SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA AND MADRAS

ఆంధ్రపత్రిక

Regd. H. No. 506 FOUNDER DESODDARAKA K. NAGESWARA RAO సంపుటం 54. సంచిక 249

విజయవాడ, మంగళవారం 12-12-1967 THE ANDHRA PATRIKA MORNING ** 6 పుటలు 12 పైసలు

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	సాధారణం రూ. పై.	విజయవాడలో రూ. పై.
1 సంవత్సరము	51-00	44-00
6 నెలలు	25-50	22-00
3 నెలలు	12-75	11-00
1 నెల	4-25	3-75

మేనేజర్, ఆంధ్రపత్రిక

ఓం సం.లుగా ప్రఖ్యాతిగాంచినవి!
నారసింహతైలం — ఐదేళ్ల పిల్లలు మొదలు పెద్దవారి వరకు ఎవరికైనా ఉపయోగించి ఫలితమును పొందగలరు. 1 డబ్బా 4.50
రాజాపుష్పతైలం — అందమును, గడ్డమును, మీసములను, పెరుగుటకు కాలిగోళ్ల చివరలను పెంచుటకు కర్చీఫులను 1 డబ్బా 1.75
గంధకసాయనం — ఉత్తమ సస్తిక సంయోగ మగుటచే దీని వలన ఎన్నో ప్రయోజనములు కలవు. 1 డబ్బా 3.50
అన్నిటికీ పోస్టేజీ అదనము - పేర్లు కాగితాన వ్రాసి తపాలా ద్వారా ఆర్డరు పంపుట తోడనే పంపబడును.
పి.కె.ఎస్. అండుకో ఆయుర్వేద సమాజం
పెరిదేపి :: నెల్లూరుజిల్లా.

పశ్చిమకోస్తాలో తీవ్రభూకంపం: కొయినానగరం పూర్తిగా ధ్వంసం

80 మంది మృతి: 1300 మందికి గాయాలు: మొత్తం ఇళ్లన్నీ నేలమట్టం

బొంబాయిలో అనేక ఇళ్లకు బీటలు: మహారాష్ట్ర అంతటా విద్యుచ్ఛక్తి భగ్నం

హైదరాబాద్, పూనా, సూరత్, బెంగుళూరు మొదలగు పట్టణాలలో కూడా భూకంపం

బొంబాయి, డిసెంబరు 11: పశ్చిమకోస్తాలో గోవానుంచి బొంబాయివరకూ గల 400 మైళ ప్రాంతంలో ఈ తెల్లవారు ఝామున సంభవించిన తీవ్ర భూకంపం ఫలితంగా బొంబాయి సమీపంలో కొయినా నగరం పూర్తిగా ధ్వంసమైపోయింది. ఇప్పటివరకూ అందిన సమాచారాన్ని బట్టి 80 మందికి పైగా చనిపోయారు. 1300 మందికి పైగా గాయపడ్డారు. 10 వేల జనాభాగల ఈ నగరంలో ఇళ్లన్నీ కూలిపోయినట్లు తెలిసింది. 5000 మందికి పైగా నిరాశ్రయులైనారు. గాయపడినవారికి సహాయం నిమిత్తం డాక్టర్లు, మూడు ప్రత్యేక సాయుధదళాలు హుటాహుటిన కొయినా వెళ్ళాయి.

ఈ భూకంపం తెల్లవారుఝామున 4 20కి దాదాపు దక్కన్ పీఠభూమి పశ్చిమ ప్రాంత మంతటా సంభవించింది. బొంబాయి, హైదరాబాదు, బళ్లారి, సూరత్, ఉజ్జయిని, పూనాలతోబాటు మొదలైన అనేక పట్టణాలలో భూమి తీవ్రంగా కంపించి పోయింది. ఇంత తీవ్రంగా ఇటీవల కాలంలో భూకంపం సంభవించలేదు. ఈ భూకంపం వల్ల బొంబాయి విద్యుచ్ఛక్తి యూనిట్లు 8లోను 7 యూనిట్లు పనిచేయడం నిలిచిపోయింది.

బొంబాయిలో ప్రాణనష్టం లేదుకాని పాతఇళ్ళు చాలా బీటలు వారాయి. విద్యుచ్ఛక్తి భగ్నమైన వలె తంగా నగరంలో దీపాలు లేవు. పని చేయలేదు. రైళ్ళు, విమానాల రాకపోకలకు కూడా అంతరాయం కలిగింది.

కొయినానగర్‌లో సుమారు 1300 మంది గాయపడ్డారు. దాదాపు అన్ని గృహాలు కూలిపోయాయి.

కొయినా పట్టణానికి 20 మైళ్ల దూరంలో కొండలపై నుండి పల్లపు ప్రదేశంలో ఉన్న కొయినా భూగర్భ విద్యుత్తి కేంద్రం భూకంపం వల్ల పని చేయడం ఆగిపోయిందని, అధికారి వార్తల ద్వారా తెలిసింది.

ఈ ప్రాంతంలోని తాతా పవర్ కార్పొరేషన్ వారి యూనిట్లన్నీ ఉదయంనుంచి మూసివేశారు.

కొయినా ఉత్పత్తి కేంద్రానికి తాతా గ్రిడ్‌ను కలిపారని, కొయినా కేంద్రం దెబ్బ తిన్నందున తాతా గ్రిడ్ పై భారం ఎక్కువై పోయిందనీ, అందువల్ల వీటిని మూసివేయవలసి వచ్చిందనీ తాతా హైడ్రో-ఎలక్ట్రిక్ కంపెనీ ప్రతినిధి ఒకరు చెప్పారు.

తాతా హైడ్రో యూనిట్లు అన్నిటినీ తిరిగి ప్రారంభించారని, రైళ్ళేకాక, కొన్ని యంత్రాల రక్షణకు విద్యుత్తును సరఫరా చేస్తున్నామని ఆయన తెలిపారు.

తాతా ట్రాంబే విద్యుత్ కేంద్రంలోని మూడు యూనిట్లలోను ఒకటి యీ మధ్యాహ్నానికి పని చేయడం ప్రారంభించింది.

విద్యుత్ సరఫరా లేని కారణంగా బొంబాయి, కొలాబాల భూకంపాన్ని గుర్తించే యంత్రాలు పని చేయలేదు.

కారాడ్ ఆసుపత్రిలో 200 మందికి చికిత్స

కారాడ్ ఆసుపత్రిలో సుమారు వంద మందిని చేర్చారు. వీరికి చికిత్స చేసేనిమిత్తం పూనాలోని సస్సూన్ హాస్పిటల్‌కు వెంటనే 13 మంది డాక్టర్లు, ఇతర వైద్య ఉద్యోగులు ఈ రోజు ఉదయం కారాడ్‌కు బయలుదేరి వెళ్ళారు. తర్వాత మరి కొందరు వైద్యులను పంపుతారు.

హాస్పిటల్ డిప్యూటీ సూపరింటెండెంట్ కర్ణిసింగ్ పంపినదని సర్జన్‌లను, జూనియర్ లెక్చరర్లను, రిజిస్ట్రార్లను, హౌస్ మెన్‌ను కోరుతూ హాస్పిటల్ నోటీసుబోర్డులో ఒక నోటీసును పెట్టారు.

కారాడ్ ఆసుపత్రిలో వంద మందిని చేర్చుకొన్నారనీ, మరో వందకు పైగా చేర్చుకోవలసి ఉన్నదనీ కూడా యీ నోటీసులో పేర్కొన్నారు.

ఈ పెద్ద ఉదయం తగు పరికరాలతో, మూడు అంబులెన్సులు కారాడ్ వెళ్ళాయనీ, మరో 12 మంది డాక్టర్లతో మూడు జీపులు కూడా వెళ్లనున్నవనీ డిప్యూటీ సూపరింటెం

(మిగతా 6 వ పేజీలో)

పూనాలో

పూనా, కర్మాలలోను, పరిసర ప్రాంతాలలోను యీ నేల వచ్చినంత పెద్ద భూకంపం యింత వరకు ఇక్కడ సంభవించలేదు.

ఉదయం 4.17 గంటలకు ధ్వని ప్రారంభమై, యీ భూకంపం ఒక నిమిషం పాటు ఉంది.

ప్రజలు భయభ్రాంతులై ఇళ్ల నుంచి బయటికి వెళ్లిపోయారు. అప్పటికే విద్యుత్ సరఫరా ఆగి పోయింది.

భవనాల పై అంతస్తులలో ఉన్నవారికి యీ భూకంపం బాగా తెలియలేదు.

బయట చలిగా ఉండటంవల్ల పిల్లలు వార్తాపత్రికలలో చుట్టబెట్టారు. బయట నుంటలు వేశారు.

శివార్లలో రెండుసార్లు భూమి కంపించినట్లు పోలీసులు చెప్పారు.



10 వ తేదీ సాయంత్రం విజయవాడ గాంధీ మున్సిపల్ హైస్కూల్ ఆవరణలో జరిగిన బహిరంగ సభలో భారత ఉపప్రధాని శ్రీ నీలంసంజీవరెడ్డి మాట్లాడుతున్న దృశ్యం. ప్రసంగిస్తున్న దృశ్యం

నానాభీభత్సంగావున్న కొయినా పట్టణం

చవాన్, నాయక్ ప్రభృతుల సందర్శన: అనకట్టకు మాత్రం ప్రమాదం లేదని ప్రకటన

కొయినానగర్, డిసెంబర్ 11: తీవ్ర భూకంపం వల్ల దాదాపు అన్ని భవనాలు, ఉద్యోగుల నివాస గృహాలు నేలమట్టమైపోయి కొయినా ప్రాజెక్టు ప్రాంతం అంతా కూడా భీభత్సంగా కన్పిస్తోందని పీ. టి. ఐ విలేఖరి తెలియజేస్తున్నారు.

సహాయ కార్యక్రమాలు పెద్దయెత్తున సాగుతున్నాయి. పట్టణంలోని 3 వేల మంది ప్రజలను కరాడ్, సాంగ్లీ, సతారాలకు బస్సులలో 40 లక్షలలోను చేరవేశారు.

కేంద్ర దేశాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్, తమ మామూలు కార్యక్రమాలను రద్దుచేసుకొని కొయినా నగరంలో పర్యటించారు. మహారాష్ట్ర రెవిన్యూ మంత్రి శ్రీ డి. ఎ. దేశాయ్, ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. కె. వాంఖేడ్, నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ ఎన్. బి. నవాలే, ఎం. పి. సి. సి. అధ్యక్షులు శ్రీ వసంత రావుపాటిలు కూడా పట్టణంలో పర్యటించారు.

భూకంపానికి గురి అయిన ప్రభుత్వోద్యోగులందరికీ, రోజుకు సహాయంతోపాటు రెండు నెలల జీతాలు వెంటనే యివ్వడం జరుగుతుందని శ్రీ చవాన్, శ్రీ నాయక్ ప్రకటించారు.

కొయినా వెళ్లే రోడ్డుపై ఎంతవ ధ్వంసమైనందువల్ల ప్రక్కదారి వేయడం కోసం సైన్యం, ప్రత్యేక రిజర్వు పోలీసుల సహాయాన్ని వారు కోరారు. శ్రీ చవాన్ ప్రధానితో పూనాలో మాట్లాడి పరిస్థితి వివరించారు.

నేటి ఎండ్యాప్నానికి భవనాల శిథిలాలనుంచి 100కి పైగా మృత దేహాలను వెలికి తీశారు. అలా క్రింద యింకా అనేక మంది మృతులు వుండి వుండవచ్చునని భయపడుతున్నారు.

భూకంపసమాలంగ కొయినాపట్టణ సమీపాన కొండ క్రుంగి పోయింది. దానితో కొండ మీదున్న ఇళ్ళన్నీ కూడా నేలమట్టమయ్యాయి.

నేటితెల్లవారుఝామున సంభవించినభూకంపంవల్ల కొయినా డాంకు దెబ్బతిన్నట్లు వాటిల్లలేదు. అయితేదాంనుతనిఖీచేయుటానికి సైనిక సివిల్ ఇంజనీర్లను పంపడం జరిగిందని అధికార్లు చెప్పారు.

గాయపడిన వారిలో 300 మంది తీవ్రమైన గాయాలతో ఆసుపత్రులలో ఉన్నారు. మరణించిన వారిలోను, గాయపడిన వారిలోను ఎక్కువ మంది స్త్రీలు, పిల్లలేనని చెప్పబడుతోంది.

—:o:—

ప్రధాని ప్రగాఢ సంతాపం

సహాయ కార్యక్రమాలకు రు 2 లక్షల మంజూరు

న్యూఢిల్లీ, డిసెంబరు 11: మహారాష్ట్రలోని వివిధ ప్రాంతాలలో నేటి ఉదయం సంభవించిన భూకంపంవల్ల ఆస్తులకు, ప్రాణాలకు కల్గిన అపారనష్టం పట్ల తన తీవ్ర విచారం దోళనను వ్యక్తంచేస్తూ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి మహారాష్ట్ర ముఖ్య మంత్రికి ఒక సందేశాన్ని పంపించారు.

సహాయ కార్యక్రమాలు నిర్వహించటం కోసం ప్రధాని జాతీయ సహాయ నిధినుంచి రెండు లక్షల రూపాయలను శ్రీమతి గాంధి మంజూరు చేశారు.

గోవాలెఫ్టినెంట్ గవర్నర్‌కు కూడా ఆమె సంతాపసందేశాన్ని పంపించారు. గోవాలోసహాయ కార్యక్రమాలు నిర్వహణకు గాను 25010 రూపాయలను మంజూరు చేశారు.

రాష్ట్ర న్యాయస్థానాల్లో ప్రాంతీయభాష వాడకం

కేంద్రం అడ్డుతగలదని రాజ్యసభలో న్యాయశాఖామంత్రి గోవిందమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబరు 11: ఏ రాష్ట్ర ప్రభుత్వమయినా తన రాష్ట్రంలోని హైకోర్టుతో సహా అన్ని న్యాయస్థానాల వ్యవహారాల్లోను ప్రాంతీయ భాషను ప్రవేశపెట్టదలచుకుంటే, కేంద్రం అడ్డుకాదని, న్యాయశాఖామంత్రి శ్రీ పి. గోవిందమీనన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

శ్రీయుతులు రాజనారాయణ, వి. ఎం. ఫోర్డియా, పి. చటర్జీల ప్రశ్నలకు జవాబిస్తూ చట్టాలను హిందీలోకి, ప్రాంతీయ భాషలలోకి తర్జుమా చేయడంలో న్యాయశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయపడుతున్నదని ఆయన వెల్లడించారు.

కేంద్ర చట్టాలను హిందీలోకి, యితర ప్రాంతీయ భాషలలోకి అనువదించే బాధ్యతను కేంద్రమే స్వీకరించిందని ఆయన తెలిపారు.

న్యాయసంస్థల వ్యవహారాల్లో ప్రాంతీయ భాషలను ప్రవేశపెట్టే బాధ్యత రాష్ట్రాలదేనని ఆయన అంతకు ముందు ఒక అనుబంధ ప్రశ్నకిచ్చిన సమాధానాన్ని సవరించేస్తూ, రాజ్యాంగంలోని ఏర్పాట్లనుబట్టి ప్రాంతీయ భాషలకు మార్చివేసి కేంద్రం బాధ్యత అని శ్రీ ఫోర్డియా శ్రీ చటర్జీ వాదించారు.

ప్రాంతీయ భాషే అధికార భాష అని ప్రతి రాష్ట్రం చట్టంచేయవలసి వున్నదని, చాలా రాష్ట్రాలు యింతవరకు అలా చేయలేదని న్యాయ శాఖామంత్రి జవాబిచ్చారు. (యు. ఎస్. ఐ.)

అయిదు సంవత్సరాలలోగా న్యాయస్థానాల్లో, హిందీ, ప్రాంతీయ భాషల వాడకం జరిగిపోవాలని మూడు మాసాల క్రిందట జరిగిన రాష్ట్ర న్యాయ శాఖా మంత్రుల సమావేశంలో ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ చెప్పలేదని ఆయన శ్రీ ఎ. డి. మణి ప్రశ్నకు జవాబిస్తూ తెలియజేశారు. కేంద్ర చట్టాలను హిందీలోకి, యితర ప్రాంతీయ భాషలలోకి అనువదించే కార్యక్రమం అయిదు సంవత్సరాలలో పూర్తి కావచ్చునని ఆయన నమ్మాం చారని శ్రీ మీనన్ చెప్పారు.

"అంగీకారం సాధనకు పయత్నం చేస్తాను"

ఎ.ఐ.సి.సి పర్యవేక్షకుడు లలిత్ సేన్ ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 11: ప్రదేశ్ కాంగ్రెసు ఎన్నికల పర్యవేక్షణకు అఖిల భారత కాంగ్రెసు సంఘం నియమించిన పరిశీలకుడు శ్రీ లలిత్ సేన్ ఎన్నికలకు సంబంధించిన సిగ్నిఫికెంట్ కార్యక్రమాలు పూర్తిచేయడానికి నేడిక్కడికి వచ్చారు.

ఈనెల 14వ తేదీన ఏర్పాటైన ప్రదేశ్ కాంగ్రెసు కొత్త సభ్యుల సమావేశం విషయంలో తలయెత్తిన వివాదాన్ని గురించి తాను ఇరు వర్గాలతో చర్చలు జరిపి ఒక అంగీకారాన్ని కుదిర్చేందుకు ప్రయత్నం చేస్తానని ఆయన అన్నారు.

శ్రీ లలిత్ సేను కొన్ని రోజులు ఇక్కడనే ఉంటారు. ఈ రోజు లేకువ్యూ అతిథిగృహంలోనే ఇరువర్గాల నాయకులతో సమావేశాలు ప్రారంభించారు. రేపు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి కూడా చర్చలు జరుపుతారు. ముఖ్యమంత్రి జిల్లాలలో తమ పర్యటన ముగించుకొని రేపు నగరానికి తిరిగివస్తున్నారు.

వివాదాశ్రయంలో శ్రీ లలిత్ సేనును ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కాసాని వెంకటరత్నం, ప్రదేశ్ ఎన్నికోద్యోగి శ్రీ నందా నారాయణప్ప కలుసుకున్నారు. వారిరువురు ఎత్తిన ప్రతినిధుల సమావేశానికి కూడా హాజరైనారు.

శ్రీ లలిత్ సేను మాట్లాడుతూ "నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు ఈ నెల 14వ తేదీన సమావేశం జరగాలని లోగడ కుదుర్చుకొన్న ఒప్పందంలో ఉన్నది. స్పష్టంగా నా మాత్రంగా జ్ఞాపకంలేదు అని శ్రీ లలిత్ సేను ఒక ప్రశ్నకు జవాబిస్తూ అన్నారు.

14వ తేదీన జరిగే సమావేశానికి ప్రదేశ్ ఎన్నికోద్యోగి అధ్యక్షత వహించాలని నీరు వ్రాసిన లేఖలో పేర్కొన్నారా? అని అడిగా, శ్రీ లలిత్‌సేను అవునని అన్నారు.

మీరు అలా వ్రాసివున్నారంటే 14వ తేదీన సమావేశం జరగడం నిశ్చయమనే ఉద్దేశంతో మీరు ఉన్నట్లు కదా అని అనుగగా "నిజమే. 14వ తేదీ సమావేశం జరగడం అన్నది, ఒప్పందంలోని ఒక అంశం అని నాకు జ్ఞాపకం" అని ఆయన చెప్పారు.

ఎన్నికల నిమిత్తం ఏర్పాటయే సమావేశం ఎట్టి పరిస్థితులలోను, నియమావళిబద్ధంగా జరగడం అవసరమనీ, ఏమిజరుగుతుందో చెప్పలేనని ఆయన అన్నారు.

14వ తేదీన సమావేశం జరిగేచోట్లలో ఒప్పందం ప్రకారం మిగిలిన అన్ని ఎన్నికలు ఆ రోజే పూర్తికావలసియుంటుందని శ్రీ లలిత్ సేను చెప్పారు.

హైదరాబాద్‌లో భూకంపం

పైదరాబాదులో తెల్లవారుఝామున 4.23 గంటల ప్రాంతంలో భూమి మూడు సెకండ్ల పాటు తీవ్రంగా కంపించింది.

మొదట్లో భూమి చలా మెల్లగా కంపించడం ప్రారంభించి, క్రమంగా తీవ్రమైందని సైదాబాదులో అబ్జర్వేటరీ డైరెక్టర్ డాక్టర్ కారండికర్ చెప్పారు.

ఉదయం 5 గంటల వరకు భూమి స్వల్పంగా కంపిస్తూనే ఉంది. ఉదయం 4.25 గంటలకు కిటికీ తలుపులు కొట్టుకుంటూ తుపాకి పేలినవి వచ్చిందని ఆయన చెప్పారు. జంట నగరాలలోని కొన్ని ప్రాంతాలలో ప్రజలు యిళ్ల నుంచి బయటికి వెళ్లిపోయారు.

హైదరాబాదులో ఆస్తి, ప్రాణ నష్టాలు కలిగినట్లు ఏమీ తెలియలేదు.

తమ అబ్జర్వేటరీలో భూకంపాన్ని గుర్తించినట్లు డాక్టర్ కారండికర్ చెప్పారు.

హైదరాబాదులో 1946లో ఒకసారి భూమి తీవ్రంగా కంపించింది.

రాయచూరు, కొల్హాపూర్ ప్రాంతాలలో భూకంపం

వంతెన కూలడం వల్ల రాకపోకలకు అంతరాయం: భవనాలకు విపరీత నష్టం

బొంబాయి, డిసెంబరు 11: నేటి తెల్లవారు రూమున నాలుగు గంటల 25 నిముషాలకు రాయచూరులో భూమి స్వల్పంగా కంపించింది. ఒక నిముషంపాటు కిటికీ తలుపులు కొట్టుకున్నాయి. ఎట్టి నష్టంజరిగినట్టు వార్తలు యింతవరకు రాలేదు.

మీరాపంథాకంలోని పరిశోధనాలయం నేటి తెల్లవారుఝామున 4.23 గంటలకు పూనాకు దక్షిణంగా 115 కిలో మీటర్ల దూరంలో కొయినా పరిసరాలలో భూమి కంపించినట్లు నమోదు చేసింది. ఇది పెద్ద భూకంపంగా గుర్తించింది.

పశ్చిమతీరంలో 1965 జూన్ 4వ తేదీన, 1965 సెప్టెంబర్ 6వ తేదీన, 1965 నవంబర్ ఎనిమిదవ తేదీన, 1967 ఫిబ్రవరి 17వ తేదీన (రెండు పర్యాయములు) 1967 ఏప్రిల్ 25వ తేదీన, 1967 సెప్టెంబర్ 13వ తేదీన (రెండు పర్యాయాలు) భూమి కంపించినట్లు, యీ పరిశోధనాలయం పేర్కొన్నది. అయినే నేడు కంపించినంత తీవ్రంగా లోగడ కంపించలేదు.

రత్నగిరి

భూకంపంవల్ల తూడిచివుళాన్ రోడ్డుపై గల వంతెన కూలడంవల్ల రత్నగిరికి చేరిన

(మిగతా 2 వ పేజీలో)

విజయవాడలో భూకంపం

ప్రజల అనుభవాలు

విజయవాడ, డిసెంబరు 11: ఈ రోజు తెల్లవారుఝామున యిక్కడ 4.25 — 4.30 గంటల మధ్య కొద్ది సెకండ్ల సేపు భూమి కంపించినట్లు అనిపించింది. పరీక్షలకు తెల్లవారు రూమునలేచి చదువుకుంటున్న కళాశాల విద్యార్థులు చదువు కుంటుండగా కొందరికి కళ్ళు తిరిగి నట్లు అనిపించింది. ఏమిటిఅని చుట్టూచూస్తే పంచం కదలటం, కిటికీలు వూగడం గమనించారు.

ఉదయం గోడకువున్నగడియారాన్నిచూస్తే బాగావుండి పనిచేస్తున్న గడియారాలు ఆగిపోయాయి.

తెల్లవారు రూమున రైలుదిగి రిక్షాలో వస్తున్న గృహస్థు ఒకరు రిక్షాపండి కళ్ళు తిరిగి తూలిపోయాడని తెలుస్తోంది. రిక్షాలాగే ఆతనుకూడా పడిపోయే పరిస్థితిలో వుండగా వెంటనే తెప్పరిల్లుకున్నట్లు ఆ గృహస్థు ఆంధ్రపత్రిక ప్రతినిధితో చెప్పారు.

—:o:—

ఈ వారం!
ఆంధ్ర సచిత్ర వారపత్రిక
★
నా అనుభవాలు
టి. ఎన్. సదాశివం
అక్కినేని నాగేశ్వరరావుతో
ఇంటర్వ్యూ
అమెరికాలో లైంగిక నేరాలు
చెయ్యని వారెవరు?
మనూజర్ వరదరాజారావు?
కవులు, వ్యాసాలు
యితర ఆకర్షణలతో
వెలువడింది!

నేడే చూడండి!
శారద- నాలోనిదం పూలిపువలు పూలా చేస్తున్నావా అన్నయ్యా!
సత్యం, కాలిపువలేలు పోయుటలేదు కదమ్మా.

మహాభినీ ఆర్ట్ పిక్చర్స్
ఆడపడుచు
పూర్ణా ఫిల్మ్
విడుదల - దిగ్విజయం
కె. హేమాంబరధరరావు

పొట్టి శ్రీరాముల 15 వ వర్ధంతి

విజయవాడలో భారీ ఏర్పాట్లు సన్నాహాలు

విజయవాడ, డిశంబరు 8: ప్రత్యేక ఆంధ్రరాష్ట్రంకోసం ఆత్మబలిదానం చేసిన బహుజనరాష్ట్ర నిర్మాణానికి పునాదులు వేసిన పుణ్యమూర్తి శ్రీ పొట్టి శ్రీరాములు 15వ వర్ధంతి ఉత్సవాన్ని డిసెంబరు 15వ తేదీన విజయవాడలో భారీఏర్పాట్లతో జరపటానికి సన్నాహాలు ప్రారంభమయ్యాయి.

శ్రీ భగత్ సింగ్ సేవాదళంవారు యిక్కడ మహాసభకై నగర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయటానికి నిర్ణయించారు. ఇందుకు అన్ని వర్గాలవారిని, ముఖ్యంగా పాటి వ్యవసాయదారులు, విద్యార్థులు, కార్మికులు, కర్షకులు, రిక్షాలాగువారిని అందరిని సమీకరించి ఈ ఉత్సవాన్ని అత్యంత జయప్రదంగా నిర్వహించాలని నిశ్చయించామని సేవాదళ అధ్యక్షులు శ్రీ నూకల రామారావు ప్రకటిస్తున్నారు.

ఆంధ్రప్రభుత్వ రవాణాశాఖామాత్యులు శ్రీ టి. వి. గురుమూర్తి, ఇరిగేషన్ శాఖామాత్యులు శ్రీ నీలంసిద్ధారెడ్డిగార్లను యీ ఉత్సవంలో పాల్గొనటానికి ఆహ్వానించటానికి నిశ్చయించారు.

ఈ సందర్భంలో ఏర్పడిన ఆహ్వాన సంఘానికి శ్రీయుతులు నూకల రామారావు (అధ్యక్షులు) కొలిసెట్టి హనుమయ్య (కార్యాచరణ అధ్యక్షులు), పి. శ్రీనివాసరావు (ప్రధాన కార్యదర్శి), కె. పిచ్చిరాజు, ఎం. ఫ్రాన్సిస్ (సహాయ కార్యదర్శులు), టి. దుర్గారావు (కోశాధికారి)గా ఎన్నికైనారు

(శ్రీయుతులు టి. ఏ. ఎస్. చలపతిరావు, (ఎం ఎల్ ఎ), మరుపిళ్ల చిట్టి (ఎం.ఎల్.ఎ) జి. ఎస్ రాజు, పచ్చిపులుసు వెంకటసుబ్బారావు, కావాని వెంకటరత్నం సహా సభ్యులుగా ఎన్నుకొబడ్డారు

ఆర్థిక సంఘ అధ్యక్షులుగా శ్రీ డి. రాజారావు, అలంకారకమిటీకి శ్రీయుతులు ఎం. వి. దాస్, ఆర్. జోషి, ప్రచారక కమిటీకి శ్రీయుతులు టి. మోహనరావు, ఎన్. కొండలరావు, వూరేగింపు కమిటీకి శ్రీయుతులు ఎస్. క్రిస్టఫర్, సీతాపతిరావు, ఆర్. జక్రియాస్, వి. రాజారావు, ఎస్. పి. పాండురంగారావు, వైజ్ఞానిక కమిటీకి శ్రీయుతులు ఎస్. నరసింహారావు, పిల్లి జక్రియస్, ఎస్. సూర్యనారాయణమూర్తి, వి. ఎ. ఆర్ప్, కార్యకర్తల కమిటీకి శ్రీయుతులు ఎం. జార్జి, ఎస్. కోటేశ్వరరావు, పి. హెచ్. జగన్నాథరావు, టి. జవారి, టి. పి. వి. రాజు, కె. సుబ్బారావు, ఎ. రాములు ఎన్నుకొబడ్డారు.

—:o:—

రామవరప్పాడు ఉపాధ్యాయునికిసన్మానం

విజయవాడ, డిశంబరు 2: రామవరప్పాడు హైస్కూలు ఏనిమి అప్గ్రేడ్ (వ్రుం.) మరి పాటశాలలో హెడ్మాస్టర్ గ్రేడ్ ఉపాధ్యాయులుగా పని చేసి రిటైరయిన శ్రీ పంచకర్ల నాగయ్యను పాటశాల ఉపాధ్యాయులు నూతన వస్త్రాలు బహూకరించి సన్మానించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు ప్రధానోపాధ్యాయులు శ్రీ కె. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. ఉపాధ్యాయులు శ్రీయుతులు వి. వెంకటేశ్వరరావు, పి.హెచ్. సుబ్బారావు, ఎస్. వి. సుబ్బారావు, శ్రీమతి ఎస్. జయప్రదగారలు శ్రీ నాగయ్య గుణగణాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. విద్యార్థినీ, విద్యార్థులు ఇల్లా వెంకటేశ్వరమ్మ, నమ్మెట సాంబయ్య, కాకాని సుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

శ్రీ నాగయ్య కృతజ్ఞత ప్రకటించారు. శ్రీ కృష్ణారావు వందన సమర్పణ చేశారు.

రు. 20 లకే ట్రాన్సిస్టర్

ఫిలిప్స్ రేటెస్ పద్ధతిపై రు.20/—లకే, ఆల్ వరల్డ్ 3 బ్యాండు, ట్రాన్సిస్టర్ పరమేశ్వరుడుకు పంపబడును. మీ ఆర్డరు ఇంగ్లీషులో వ్రాయండి. Ceylon Traders; (APM 72) POST BOX 1257, Delhi-6.

వాయిదా చెల్లింపు పద్ధతిన ట్రాన్సిస్టర్లు వెలకు రు. 30/- వంతునవెల్లించి "మహర్" పోర్టబుల్ 3 బ్యాండ్, ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టర్ పొందండి. గ్యారంటీ పట్టి ప్లాస్టిక్ కేసు కూడా వుండగలదు Jagson Agencies APM 88 P.B. 1212 Delhi—6.

మి మి సరి

ఇకమీద ప్రింటింగు మిషనులు కొనువారందరికి 20% రాంగ్ డిస్కౌంట్ రేట (ప్రింటింగ్ మిషనుల్ (రు. 1200 విలువగల) ఒక వైర్‌స్టిచింగ్ మిషను ఉచితంగా యివ్వబడునని హెచ్ఎంఎ యిప్పుడు ప్రకటించుచున్నది. త్వరగా డెలివరీ పొందుటకు మీ ఆర్డర్లు వెంటనే పంపండి. హైర్ పర్చేసి పద్ధతి కూడా వేర్పాటు చేయబడును. హిందూస్థాన్ మెషిన్ (కాప్ట్), 286, రింగిస్ట్రీట్ పీఠి మద్రాసు—1.

చేతి గడియారం

రు. 6/- లకు మాత్రమే

5 జ్యూయల్స్‌గలచేతి గడియారం, 5 యేండ్ల గ్యారంటీతో రు.6/— లకే వి.పి. చెయిన్ పద్ధతి ద్వారా పొందండి. పోస్టేజీరు. 1-15 అదనం. ఈ ఎనిమిదవ సెంట్ వ్యాపారాభివృద్ధికై యీ స్కీము ప్రవేశపెట్టబడింది. డబ్బు లేనివారి డబ్బు వాపసు చేయబడును. Swiss Watch Trading Co., P.B. 87 (A.P.T) Jullundur City.

భూసంస్కరణల అమలు

రాష్ట్రాలపై కేంద్రం వత్తిడి: రాజ్యసభలో షిండే వెల్లడి

న్యూఢిల్లీ, డిసెంబరు 11 : అన్నిరాష్ట్రాలలోను సత్వరంగా భూసంస్కరణల అమలును పూర్తి చేయవలసిన ఆవశ్యకతను గురించి అయా రాష్ట్రాలకు కేంద్రం పట్టి నొక్కి చెప్పడం జరిగిందని ఆహార, వ్యవసాయ శాఖ సహాయ మంత్రి శ్రీ వి. పి. షిండే నేడు రాజ్యసభలో చెప్పారు.

భూసంస్కరణలు అమలు జరపక పోవడం, మినహాయింపుల ప్రయోజనాలను నెట్టివేయడం వలన కలిగే అనర్థాలను రాజ్యసభ సభ్యులు ఎత్తిచూపినట్లు శ్రీ రాజనారాయణ్, తదితర సభ్యులు ఆలోచించారు.

మంత్రి మాట్లాడుతూ భూసంస్కరణలు రాష్ట్రాలకే సంబంధించినవని, మినహాయింపు నిబంధనలు ఎవరికి, చిత్తశుద్ధితో వేగంగా భూసంస్కరణలను అమలు జరపవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను ఒప్పించడానికి తాము ప్రయత్నిస్తున్నామని అన్నారు.

భూసంస్కరణ శాసనాలలో కొన్నిలోపాలు దృష్టికి తెస్తూ అయా రాష్ట్రాల ముఖ్య మంత్రులకు కేంద్ర ఆహార, వ్యవసాయ మంత్రి ఇటీవల ఒక లేఖ వ్రాశారు.

వివిధ రాష్ట్రాలల్లో సాగుకాగల భూమి, సాగుకాని భూమిని బట్టి భూగరిష్ఠ పరిమితి 18 నుంచి 336 ఎకరాల వరకు ఉండనని శ్రీ షిండే అన్నారు. దాదాపు అన్ని రాష్ట్రాలల్లోను ఏళ్లకాలం పట్టి నట్టి ఆయనకు అనుకూలం కాగలుగుతుంటే వర్గం ఒకటి నాగభూమిలో ఉన్నట్లు తెలుస్తున్నది. అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

నాగ భూమిలో చట్టబద్ధంగా వున్న ప్రభుత్వం కిందా, అజ్ఞాతనాగ ప్రభుత్వంకిందా చెరినగం మంది ప్రజలు వున్నట్లు జనసంఘ నాయకుడు శ్రీ బరువా అన్నారు.

అమెరికాలో తాముఅధికారంలోకి వస్తే అజ్ఞాత నాగాలకు సహాయం చేయగలమని రిబ్బి కలు సాక్షి చెబుతున్నదని, అజ్ఞాత నాగాలను అమెరికా పరిపరిశోధక సంస్థ నెట్టగొడుతున్నదని శ్రీ డి. బరువా సమర్థించారు.

లండన్‌లో ఫిజీతో భారత్ మంత్రుల చర్చలు

లోక్‌సభలో బరువా ఆరోపణ: తమకు తెలియదని ప్రధాని ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 11: భారతీయ మంత్రులు ఇంగ్లాండ్ పర్యటనలో నాగ నిర్వాహ నాయకులు ఫిజీకు కలుసుకొన్నారని ఫిజీ అనుచరులు తమతో చెప్పినట్లు లోకసభలో పేర్కొనటం ద్వారా నేడు శ్రీ హేంబారువా సభలో కలవరం కలిగించారు.

ఇటువంటి సమావేశాల విషయమైతే తమకేమీ తెలియదని ప్రధాని శ్రీమతి గాంధి చెబుతూ, శ్రీ బారువా గినుక తమకు తగు సమాచారం అందజేస్తే దానిపై పరిశీలన జరుగుతుందని కూడా తమకు తెలియజేశారు.

శ్రీ బారువాయి లండన్‌లో నాగ నాయకుని కలుసుకొని వుండవచ్చునని ఒక కాంగ్రెస్ సభ్యుడు చెప్పగా శ్రీ బారువా ఆగ్రహంతో దానిని తిరస్కరించారు. శ్రీ ఫిజీకు తాము కలుసుకొనాలని ఫిజీ అనుచరులు తమకు సూచించగా తాము తిరస్కరించినట్లు శ్రీ బారువా అన్నారు.

నాగ భూమిలో తన అనుచరులకు శ్రీ ఫిజీ వ్రాసిన లేఖను బట్టి ఆయనకు అనుకూలం కాగలుగుతుంటే వర్గం ఒకటి నాగభూమిలో ఉన్నట్లు తెలుస్తున్నది. అని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు.

నాగ భూమిలో చట్టబద్ధంగా వున్న ప్రభుత్వం కిందా, అజ్ఞాతనాగ ప్రభుత్వంకిందా చెరినగం మంది ప్రజలు వున్నట్లు జనసంఘ

'దేశంలో త్రిభాషాసూత్రం అమలు జరగాలి'

విజయవాడ సభలో వెంకట్రార్డీ సూచన

విజయవాడ, డిసెంబర్ 10 : ఉప ప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్ నేటి సాయంకాలం ఇక్కడ జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ యిలా అన్నారు:

"మనం ఈనాడు అనేక చిక్కులను ఎదుర్కొంటున్నాం. వ్యవసాయ, పారిశ్రామిక, సాంఘిక సంక్షేమ రంగాలలో అభివృద్ధి సాధించాలని సామాన్య ప్రజలకు సుఖ సంపదలు లభించ చేయాలని మనం కృషి చేస్తున్నాం. అయితే గత రెండు సంవత్సరాలలో దేశంలో ఎన్నడూ కని విని ఎరుగనంతటి క్షామం తాండవించింది. దానికితోడు 1963, 65 లలో రెండు వర్షాయాలు మన ఇరుగు పొరుగు దేశాలవారి దురాక్రమణ జరిగింది.

"వర్షాభావంవల్ల 300 లక్షల టన్నుల ఆహారం ఉత్పత్తి నష్టపోయాము. వ్యవసాయ రంగం కుంటుపడినందువల్ల పరిశ్రమలకు కావాల్సిన ముడిసరుకు ఉత్పత్తి కావటానికి సాధ్యంకాలేదు. వీటికితోడు పదేశాలవారు ఉమడుపుతూనా ఆర్థిక సహాయం చేయలేదు.

"అయినా ఈ చిక్కులను మనం అధిగమించగలిగాం. బ్రిటిషుపాలనలో దేశంలో క్షామంవల్ల ప్రజలు ఎంతో మంది మరణించారు. 1943 లో కలకత్తా వీధులలో 30 లక్షల మంది ప్రజలు మరణించారు. గత రెండు సంవత్సరాలుగా దేశం ఎదుర్కొన్న అపాయాలు క్షామంలో ప్రాణనష్టం ఏమీ లేకుండా కాపాడుకోగలిగాం.

"ఈ దుర్భిక్ష క్షామంవల్ల ప్రజలకు ఆర్థిక సహాయం చెయ్యటానికి గత సం వత్సరాలలో ప్రభుత్వం 100 కోట్లు రూపాయలు ఖర్చు చేయాల్సి వచ్చింది. క్లిష్ట ఆహార పరిస్థితి వల్ల పరిశ్రమలలో పనిచేస్తున్న ఉద్యోగులకు, ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యం పెంచాల్సి వచ్చింది. వీటన్నిటివల్ల దేశ సంపద వివిధ రంగాలలో ఉత్పత్తి పెరుగుదల సాధించలేకపోయాము. ప్రభుత్వం తప్పులు చేయలేదని చెప్పను. అయితే బుద్ధి పూర్వకంగా మాత్రం తప్పులు చేయలేదని మాత్రం నిష్కర్షగా చెప్పగలను. శీఘ్రగతిని దేశం అభివృద్ధి చెందాలి అట్టడుగున వున్న ప్రజా సామాన్య ఆర్థిక పరిస్థితి మెరుగు కావాలని ఆవేశంతో చేసిన కార్యక్రమంలో కొన్ని లోపాలు వుండటం సహజం. ప్రభుత్వం అంటే ప్రజలు నిర్మించిందేకదా. మానవులు లోపాలు చెయటం సహజం.

"అయినా 300 లక్షల టన్నుల ఆహారం వ్రమంవల్ల నష్టపడినా, మనం దిగుమతి చేసుకున్న ఆహారం 200 లక్షల టన్నులు మాత్రమే. అదృష్టవశాత్తు ఆ చిక్కులన్నీ అధిగమించగలిగాం. ఈ సంవత్సరం అన్ని రాష్ట్రాలు వ్యవసాయంకంగా బాగా కృషి చేశాయి. గత మూడు నెలలుగా వర్షాలు లేకపోవటంవల్ల కొద్ది కొద్దిగా అక్కడక్కడా కొన్ని ప్రాంతాలలో రైతులు పరిస్థితులు వచ్చినా దేశం మొత్తం మీద పంట బాగానే వుంది. మంచి సంవత్సరమనే చెప్పుకోవాలి. ఇక మంచి మన చిక్కులు తీరటం ప్రారంభం అవుతుంది. పరికొన్ని సంవత్సరాలలో మన చిక్కులన్నీ తొలగిపోతాయి.

"ఇప్పటికి ఇంతే చెప్పగలిగాను నాకు తెలుగు రాదు. మీకు హిందీరాదు. హిందీలో మాట్లాడినట్లయితే ఇంకా ఎక్కువసేపు ఇంకా ఎన్నో సంగతులు చెప్పగలిగేవాడిని. ఇంగ్లీషులో మాట్లాడటం వల్ల నేను రాంతర్జనమాత్రమే సరిపోయింది. అందువల్ల నేను చెప్పదలచుకున్నదంతా చెప్పటానికి సమయంలేదు. గాంధిగారు అందువల్లనే ప్రాంతీయ పరిపాలన అంటా ప్రాంతీయ భాషలోను దేశ పరిపాలన జాతీయ భాషలోను జరగాలని సూచించారు. త్రిభాషా సూత్రం అమలు జరిగితే చాలు. కాని ఈనాడు చూస్తున్నది ఏమిటి? పార్లమెంటు ముందు భాషా బిల్లు వుంది. బజారు పడి అల్లర్లు చేసుకుంటే ఎవరికి లాభం? ఆస్తినష్టంవల్ల అభివృద్ధి కుంటుపడుతుంది. అందువల్ల ఫలితాలు ఆలస్యంగా అందుతాయి. యువకులు ఈ ఫలితాలను అనుభవించవలసినవారు. ఈ ప్రమాదానికోసం కావద్దని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు.

శ్రీ మొరార్జీ గన్నవరం విమానాశ్రయం నుంచి ఆటోనగర్ వచ్చేదారిలో ప్రజలు రోడ్డుకు యిరువైపుల బారులుతీర్చి జైజైనినాదాలు చేస్తూ అఖండ స్వాగతం యిచ్చారు. ముఖ్యంగా నిడమానూరు, రామవరప్పాడు, పడమట గ్రామాల్లో అత్యధిక సంఖ్యలో ప్రజలు పాల్గొని రింగురోడ్డు మీద మేరీస్టెల్లా కాలేజివద్ద అధ్యాపకులు, విద్యార్థులు త్రివర్ణ పతాకాలు చేతపట్టుకొని బారులు తీర్చి స్వాగతం యిచ్చారు. అలాగే నిర్మలా కాన్వెంటు బాలబాలికలు ఉత్సాహంగా స్వాగతం చెప్పారు.

ఆటో నగర్

జవహర్‌ఆటోనగర్‌లో పారిశ్రామికవాడ పరిశ్రమలశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎల్. వి. ఎల్. నరసింహారావు అసిస్టెంటు డైరెక్టరు శ్రీ కృష్ణమూర్తి ఉపప్రధానికి స్వాగతం యిచ్చారు. ఈ సమావేశానికి పరిశ్రమలశాఖ డైరెక్టరు శ్రీ ప్రతాపరెడ్డి పార్లమెంటు సభ్యులు శ్రీ మద్ది సుదర్శనం కూడా హాజరైనారు.

ఆటోఇండస్ట్రీయిస్ అసోషియేన్ కార్యదర్శి శ్రీ రామమోహనరావు స్వాగత వక్తగా మెమొరాండం సమర్పించారు. ఇది పరలో ఆంధ్రప్రభుత్వ ఆర్థిక మంత్రి శ్రీ డా. చెన్నారెడ్డి ముఖ్య మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పరిశ్రమల మంత్రి శ్రీ గురుమూర్తి కేంద్ర మంత్రి డా. కె. ఎల్. రావుగార్ల సహకార సహాయాలతో యీ ఆటోనగరం శ్రీఘ్ర గతిని నిర్మాణం కాబోతుందని ప్రధాని ఇందిరా గాంధి శంఖుస్థాపం చేశారని వివరం చేశారు. ఈ ఆటోనగర్‌లో 325 ఫ్యాక్టరీలు, స్పేరు పార్టులు తయారుచేసే 58 షెడ్లు రూపొందగలవని వివరించారు. అయితే ఇంజన్ల పంపులు, స్లోర్‌మిల్లులు మొదలగు అనేక పరిశ్రమలు యిక్కడ రూపొందగలవన్నారు. ముఖ్యంగా ఆటోమొబైలు పరిశ్రమకు విజయవాడ కీలకస్థానంలని, 3000వాహనాలు పునర్నిర్మాణంఅయి సర్వీసుసేయబడుతున్నాయని రు ఎలెక్ట్రికలీపవర్ స్టేషను, స్టేటు బ్యాంకుశాఖ నెలకొల్పబడ్డాయి.

ఈ పరిశ్రమకు అంతా పట్టుగొమ్మ అయిన మెకానికు అర్థిక సహాయానికి అర్హులుగా పరిగణింపబడుతున్నారని ఆర్హులుగా పరిగణింపబడ్డవారికే స్టేట్ బ్యాంకు సహాయం చెస్తోంది అని ఈ పద్ధతి మారకం అన్నారు.

పరికరాల స్టోరురూము నిర్మాణాన్ని కేంద్ర ప్రభుత్వం ఆదేశించగలదని ఆశించారు.

పరిశ్రమల స్థాపనలకు ప్రాంతీయ అసమానత్వం పుండటంవల్ల ఆంధ్రదేశం సరిగ్రామికంగా వెనుకబడి వున్నదని, అందువల్ల చిత్తూరు లేదూరు పట్టణం విజయవాడలో స్థాపించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ మొరార్జీ తమ ప్రసంగంలో ఆటోనగరం ఇంత త్వరితగతిలో అభివృద్ధిచేయటం తమకు ఎంతో సంతోషం కలిగిస్తోందని ఈ ఆటో నగరంవల్ల తెలివితేటలు, సామర్థ్యాలు గల మెకానికులు తమ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించటానికి దేశ పురోభివృద్ధికి కృషి చేయటానికి అవకాశం కలుగుతుంది అని విశదం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అధ్యక్షత వహించారు.

గుడివాడలో బాల్ బాడ్మింటన్ పోటీలు

భారత మోటార్సు రాష్ట్ర ఛాంపియన్‌షిప్ లక్ష్యం

గుడివాడ, డిసెంబరు 10 : ఇక్కడి కరెడ్డి బాలకృష్ణశాస్త్రి స్టేడియంలో జరుగుతున్న రాష్ట్ర బాల్ బాడ్మింటన్ పోటీలలో భారతమోటార్సు (రాజమండ్రి) జట్టు ఛాంపియనుషిప్ కైవసం చేసుకున్నది. భారత మోటార్సు జట్టు ఇండిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ (మద్రాసు) జట్టుపై 2—1 గేములతేడాలో పోడించింది. ఈ పోటీలు లీగ్ పద్ధతిలో జరిగాయి. ఈ లీగ్‌లో భారత మోటార్సు జట్టు తమపాల్గొన్నఅయిదుపోటీలలో కూడా విజయం సాధించింది. అయితే ఫైనల్సు పోటీ చాల కష్టంపై గెలిచింది. భారత్ మోటార్సు, ఐ. సి. ఎస్. జట్టు మధ్య సమానస్థాయి జోడీల వలన కన్పించినది.

భారత మోటార్సు జట్టు మొదటి గేమ్‌లో ప్రత్యర్థులకు 11 పాయింట్లు మాత్రమే ఇచ్చి గెలుపొందింది. రెండవ గేము 29—22 స్కోరుతో ఐ. సి. ఎస్. జట్టు గెలుపొందింది. మూడవ గేము పోటీ చాలా తీక్షణంగా జరిగింది. ఒకదానిలో ఐ. సి. ఎస్. జట్టుకు 26 పాయింట్లు, భారత మోటార్సు జట్టుకు 13 పాయింట్లు వచ్చినప్పుడు, ఐ. సి. ఎస్. జట్టు ఈ గేము గెలుస్తుందని అనుకొనడం జరిగింది కాని భారత మోటార్సు జట్టు వారిని ముందుకు పోనీక, పెల్లిగా తమ స్కోరు కూడా ఆరు సర్వీసులతో వారితో సమానం చేసింది. తర్వాత 29—28 స్కోరుతో భారత మోటార్సు జట్టు ఐ. సి. ఎస్. పై గెలుపొందింది.

స్త్రీల ఛాంపియనుషిప్ ప్రభుత్వ మహిళా కళాశాల గుంటూరు వారికి లభించింది. ఈ జట్టు నెల్లూరు లేడీస్ క్లబ్ జట్టుపై ఫైనల్స్‌లో 29—26, 29—19 స్కోరుతో పోడించింది.

గుడివాడ పురపాలక సంఘం అధ్యక్షుడు శ్రీ కటారి సత్యనారాయణరావు బహుమతి ప్రదానోత్సవ సభకు అధ్యక్షత వహించారు. సంఘ కార్యదర్శి శ్రీ బి. వి. రావు వినోదిక చదివారు. ప్రముఖ క్రీడాకారులు శ్రీయుతులు పోదిరెడ్డి గోవిందరావు, నీలకంఠం బాపయ్య, అంక లక్ష్మీనారాయణలను సంఘం దుశ్శాలువ పలక సత్కరించింది. డాక్టర్ వై. నరోజిని బహుమతులు ఇచ్చారు.

బాల్ బాడ్మింటను బాలురు ఫైనల్స్ పోటీలో నర్సాపురంకు చెందిన ప్రసాదీ ఫైన్స్ జట్టు రేపల్లెకు చెందిన ఫైన్ ఫ్రండ్స్ జట్టుపై 17—29, 29—19, 29—16 పాయింట్ల తేడాతో పోడించింది. స్త్రీలలో రాజమండ్రిజట్టులోని కుమారి లలితకుమారికి, పురుషులలో భారత మోటార్సు జట్టులోని అహిందుల్లాఖానుకు ప్రత్యేక బహుమతులు లభించాయి. (స్వ. వి)

జాతీయ పోటీలకు ఆంధ్ర జట్టు ఎన్నిక

జనవరి 9వ తేదీ నుంచి రాజమండ్రిలో జరిగే జాతీయ బాల్ బాడ్మింటను పోటీలలో పాల్గొనే ఆంధ్ర జట్టుగా క్రింది వారు ఎన్నికైనారు :

పురుషులు : జి. పిచ్చయ్య (కెప్టెను), డి. భాస్కరాయణ, ఎ. భాను, టి. రామమోహనరావు, సి. సదాశివరెడ్డి, ఆర్. వి. అప్పారావు, ఎస్. వి. గోపాలరావు.

స్త్రీలు : హెచ్. శాయిరాణి (కెప్టెను), లలిత కుమారి, నిర్మల, కుసుమకుమారి, శారదా వేణుగోపాలరెడ్డి, ఎస్. పద్మ, రుక్మిణి.

బాలురు : పి. సత్యం (కెప్టెను), సం. గోపాల కృష్ణరావు, ఎస్. ఎస్. విజయ ప్రసాద్, వి. ఆర్. వి. సత్యనారాయణ, పి.హెచ్. నాగేశ్వరావు, పి. శ్రీనాథ్, టి. భరతభిధరరావు.

బహుమతి ప్రదానోత్సవ సభలో స్థానిక హోమియోపతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. సుబ్బారావు, ప్రముఖ న్యాయవాది శ్రీ టి. వి. పురుషోత్తం ప్రభృతులు మాట్లాడుతూ, గుడివాడలో శాశ్వతంగా ఒక స్టేడియం ఏర్పాటు చేయవలసిన అవశ్యకతను గురించి వివరించారు. శ్రీ ఎస్. సిదన్ సంధాన సమర్పణతో సభ ముగిసింది.

—:o:—

ఉస్మానియా యూనివర్శిటీ.

బి. ఎస్‌సి. పార్టు II (ఓల్డ్) ఫలితాలు

హైదరాబాదు, డిసెంబరు 11 : 1967. అక్టోబరు నవంబరులలో జరిగిన బి. ఎస్సి పార్టు—II (ఓల్డ్) పరీక్ష ఫలితాలు :

మెరిట్ ప్రకారం ఫస్ట్ క్లాస్ : 691—పి. పార్థసారథ్య, ఎస్. ఆర్. బి. జి. ఎస్. ఆర్. కాలేజి, ఖమ్మం.

263—పి. త్యాగరాజు, మహబూబ్ కాలేజి, హైదరాబాదు.

సెకండ్ క్లాసు : 44 45 46 51 205 64 69 370 71 566 726.

థర్డ్ క్లాసు : 58 112 19 211 47 55 86 90 374 564 612 79.

పారిస్ నగరాన్ని కలలో లపరచిన ఏడేండ్ల బాలుని దారుణ హత్య

పర్సుటిప్, (ఫ్రాన్సు) డిసెంబర్ 11: 15 సంవత్సరాల సమస్యలుల పాటశాలవిద్యార్థి జీనుక్లాడ్ ఏడుసంవత్సరాల బాలుడు ఎవరూ న్యూయల్ హాలియార్డ్‌సు ఎత్తుకొని పోయి, హత్యచేసిన సంఘటన తెలియవచ్చింది. ఎవరూ న్యూయల్ గత సోమవారంనుంచి కనబడడం లేదు. ఈ బాలుని అతని ఎత్తుకొనిపోయి హత్యచేసినట్టు జీను క్లాడ్ అంగీకరించి, పోలీసులపట్ల తనేరం ఒప్పుకున్నాడు. ఈ బాలుని భవుతికకాయం దాచిన ప్రదేశం కూడా పోలీసులకు చూపించాడు. తాను ఆ బాలుని దుడ్డుకర్రతో మోది చంపినట్టు, ఆ బాలుని తలిదండ్రులను డబ్బు అడిగినట్టు కూడా అంగీకరించాడు. అపహరణ, హత్య నేరాలను ధృవపరచి పోలీసులు చూపారు. వారం రోజుల క్రితం ఎవాన్యూయల్ బాడ తెచ్చి, ఆ బాలుని హత్య అమానుషంగా జరిగినవార్త విన్న స్త్రీలు పారిస్ వీధులలో బహిరంగంగా నిరసించారు.

ఇలువంటి నేరం ఫ్రాన్స్ చరిత్రలో కనినీ ఎరుగనిదని చెబుతున్నారు. సమాన్యులు స్త్రీలు కొన్నిచోటుల తలిదండ్రులను పంపి జీనుక్లాడ్ కొంత డబ్బు పొందాడని, ఆ తర్వాత మరికొంతడబ్బు కావాలని పెరిపోస్ చేశాడని, తెలుస్తున్నది. పోలీసులు నిష్పక్షపాతి జీన్ క్లాడ్‌ను, అతని తల్లిని ప్రశ్నలు వేసేందుకు నిర్బంధంలోకి తీసుకున్నారు. కాని ఒక్కడే ఈ అపహరణకు, హత్యకు సకలం నేనేనట్టు జీన్ క్లాడ్ చెప్పాడు.

ఉజ్జయినిలో కర్ఫ్యూ విధింపు

విద్యార్థుల ఇంగ్లీషు వ్యతిరేక ఉద్యమం దౌర్జన్య స్థాయికి చేరిన ఫలితం

భోపాల్, డిసెంబర్ 11

విద్యార్థులు నిర్వహిస్తున్న ఇంగ్లీషు వ్యతిరేకోద్యమం దౌర్జన్యరూపందాల్చటంతో ఉజ్జయినిలో నేడు కర్ఫ్యూ విధించబడినట్లు యిప్పటికు వార్తలు అందాయి.

రేపు ఉదయం ఆరు గంటలవరకు ఉజ్జయిన్‌లో కర్ఫ్యూ అమలులో వుంటుంది.

కర్ఫ్యూ విధింపుకు నీలుగా ఒక విద్యార్థి నాయకుని కస్టడీలోకి తీసుకొన్న తరువాత దవుర్జన్యం చెలరేగినట్లు తొలి వార్తలవలన తెలుస్తున్నది.

పోలీసులకు చెందిన జీపును, వ్యాన్‌ను విద్యార్థులు నష్ట పరిచినట్లు, నగరంలో అనేక ప్రాంతాలలో విద్యార్థులు రాళ్ళువిసిరినట్లు, కూడా వార్తలు అందాయి.

డి. గోపాలరెడ్డి ఎన్నిక

చెల్లనేరదని హైకోర్టు తీర్పు

హైదరాబాద్, డిసెంబరు 11: మహబూబ్‌నగర్ జిల్లాలోని కల్వకుర్తి నియోజక వర్గ నుంచి శాసన సభకు శ్రీ డి. గోపాల రెడ్డి ఎన్నిక చెల్లనేరదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు నేడు తీర్పు యిచ్చింది.

కాంగ్రెసు ప్రత్యర్థి వర్గానికి చెందిన శ్రీ గోపాలరెడ్డి ఇండిపెండెంటుగా ఎన్నికయి, శాసన సభలో కాంగ్రెసు పార్టీలో చేరారు.

రాయచూర్‌లో భూకంపం

1 వ పేజీతరువాయి

వార్త నమసరించి తెలుస్తున్నది. తత్ఫలితంగా కరాడిపిస్లాల మధ్య రోడ్డు రవాణాపూర్తిగా స్తంభించి పోయింది. చిప్లున్ పట్టణంలో అనేక గృహాలు దెబ్బతిన్నాయి. ప్రాణనష్టం వార్తలుయింకా తెలియరాలేదు.

కొయినా సగర్‌లో గాయపడిన రెండు వందల మందిని కరాడికు వైద్యంకోసం తీసుకువచ్చి అక్కడ నుంచి ట్రక్కులలో సతారాకు పంపినట్టు రత్నగిరికి చేరిన వార్తలు తెలియ చేస్తున్నాయి.

భూకంపంవల్ల అక్కల్‌కోట్ తాలూకా పెండగిరి గ్రామంలో యిల్లుకూలి ఒక స్త్రీ మరణించింది.

సోలాపూర్‌నగరంలో కూడా భూమి కంపించినట్టు వార్తలు చెరుతున్నాయి. అనేక గృహాలు బీటలువారాయి. అనేక గుడిసెలు నేలమట్టమైనాయి. సంగోలా, అక్కల్‌కోట, బార్షీలలో కూడా భూమికంపించింది.

కొల్హాపూర్

కొల్హాపూర్‌నగరంలోని ఖాండబాగ్ ప్రాంతంలో రెండు యిళ్లు కూలిపోయాయి. అనేక భవనాలు బీటలు వారాయి. నేటి ఉదయం నుంచి విద్యుత్ సరఫరా నిలచిపోయింది. మధ్యాహ్నం ఒంటిగంటవరకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం జరుగలేదు. కార్యాలయాలు, పరిశ్రమలు మూసివేశారు.

బొంబాయిలో చాలా వార్తాపత్రికలు నేటి ఉదయం సంచికను కొన్ని గంటల ఆలస్యంగా ప్రచురించాయి. విద్యుత్‌కు అంతరాయం రంగుంవల్ల రోటరీ ప్రెస్సులు పనిచేయలేదు.

గోవా

గోవాలోని వాతావరణ పరిశోధనాలయం నేటి తెల్లవారుజామున 4.21 గంటలనుంచి ఉదయం 8.31 గంటలవరకు భూమి నాలుగు సార్లు కంపించినట్టు నమోదు చేసింది.

పనాజి, వాస్కోకుపేపాలలో భూమి కంపించింది. ప్రజలు భీతహృదులై మొదటిసారి భూకంపానికి యిళ్లనుంచి వెలుపలికి వచ్చారు. ఎట్టి ప్రాణనష్టంగాని, ఆస్తినష్టంగాని, జరగలేదు.

కెనెడీ హత్య కేసులో సాక్ష్యం

జాన్సన్ దాచివేసినట్లు న్యాయవాది ఆరోపణ

డల్లాసి, టెక్సాస్, డిసెంబర్ 11: జాన్ కెన్నెడీ హత్యపై దర్యాప్తులో సాక్ష్యాన్ని అధ్యక్షుడు జాన్సన్ దాచివేశారని న్యూ ఆర్లీన్స్ జిల్లా అటార్నీ శ్రీ జిమగారిసన్, డల్లాస్ టెలివిజన్ కేంద్రం ప్రసారం చేసిన గోష్ఠిలో ఆరోపించారు.

'బుద్ధిపూర్వకంగా 'అధ్యక్షుడు జాన్సన్ సాక్ష్యాన్ని దాచివేశారని, 'కెనెడీ హత్యవల్ల అతడికంగా లాభం పొందినది ఆయనే' నని జిమగారిసన్ పేర్కొన్నారు.

వైట్‌హౌస్ సత్రిక విషయాల కార్యదర్శి జార్జి క్రిస్టియన్‌సన్ దీనిపై వ్యాఖ్యానించమ

అధికార బాషా బిల్లు : వినోబా భావే సమర్థన

హిందీ వాళ్ళకు దౌర్జన్య చర్యల వల్ల హిందీకే హాని జరుగుతున్నట్లు ప్రకటన

పాట్నా, డిసెంబరు 10.

హిందీ అభిమానులు హింసాదౌర్జన్యాలకు దిగడం ద్వారా హిందీ భాష ప్రయోజనానికే హాని కలిగిస్తున్నారని ఆచార్య వినోబాభావే నొక్కి చెప్పారు.

ఆచార్య భావే గురువారం ప్రకటనిస్తూ, ఇంగ్లీషు అక్షరాలేని వారిపై ఇంగ్లీషును రుద్దకూడదు, హిందీవద్దనుకొనే వారిపై హిందీని రుద్దకూడదని అన్నారు.

సర్వోదయ నాయకుని ప్రకటనను ఇక్కడి సర్వోదయ ప్రచార సమితి విడుదల చేసింది.

భాషల బిల్లు చాలా సాధారణమయినదని, ఈ సందర్భంలో శ్రీ జయప్రకాశ్ నారాయణ చేసిన ప్రకటనతో తాను ఏకీభవిస్తున్నానని భావే పేర్కొన్నారు.

ఇంగ్లీషుకు బదులు అధికార భాష హోదాను ఇవ్వరాదని, ఒకవేళ యిచ్చినా నిర్ణీతకాలం వరకే ఇవ్వాలని హిందీవాదులు కోరుతున్నట్లు కన్పిస్తున్నదని ఆయన అన్నారు. హిందీ భాషేతర ప్రాంతాలవారి అభిప్రాయాలు అడ్డు రాకూడదని కూడా వారు వాంఛిస్తున్నట్లుగా తోస్తున్నదన్నారు.

అయితే హిందీకోసం వారు వ్యవహరిస్తున్న పద్ధతివల్ల దక్షిణాదివారు ఎన్నటికి హిందీని ఆమోదించకుండా పోయే ప్రమాదం వున్నదని ఆయన హెచ్చరించారు.

దక్షిణాదిలో ప్రజలు హిందీ అధ్యయనం వల్ల ఎంతో ఎదిగిన కన్నడరున్నారని, తాను పర్యటించినప్పుడు ఈ విషయం తెలిసిందని ఆయన అన్నారు. (యు.ఎన్.ఐ.)

బోధనా భాషగా ప్రాంతీయ భాషలు

కేంద్ర విద్యామంత్రి విజ్ఞప్తి

వారణాసి, డిశంబరు 10: అన్ని విద్యాదశలలోను బోధనాభాషగా ప్రాంతీయ భాషను ప్రవేశపెట్టాలని కేంద్ర విద్యా మంత్రి డాక్టర్ త్రిగుణసేన్ నేడు గట్టిగా విజ్ఞప్తి చేశారు. ఇంగ్లీషు బోధనాభాషవల్ల ఏ విద్యార్థి కూడా వ్యక్తిత్వకమైన గుణాలను అలవరచుకోలేడని, అభివృద్ధిపరచుకోలేడని ఆయన అన్నారు. బనారస్ హిందూ విశ్వవిద్యాలయం అధ్యాపకుల, విద్యార్థుల సమావేశంలో డాక్టర్ సేన్ మాట్లాడుతూ జాతీయ, ఇతర భారతీయ భాషలను అభివృద్ధి చేయడంలో కేంద్ర ప్రభుత్వం కొన్ని తప్పులు చేసినమాట వాస్తవమే నన్నారు.

—:o:—

అనంతపురంలో నాటిక పోటీలు

నాగేశ్వరరావుకు సన్మానం

అనంతపురం, నవంబరు 30: అనంతపురము అభ్యుదయ నాటక కళా సమితి నవమ వార్షికోత్సవ సందర్భంగా నాటక పోటీలకు నిన్న సాయంకాలము లలితకళాపరిషత్‌లో జరిగిన సభలో నటసామ్రాట్ అక్కినేని నాగేశ్వరరావు ప్రారంభోత్సవము జరిపారు. జిల్లా కలెక్టరు శ్రీ డి. అరోరా అధ్యక్షత వహించారు. శ్రీ అరోరా నాగేశ్వరరావుకు స్వాగతం చెప్పారు. అభ్యుదయకళాసమితి కార్యదర్శి శ్రీ కె. సత్యరంగారావు నాగేశ్వరరావును పరిచయ మొనర్చారు, ఆయనకు స్వాగత సన్మాన పత్రము సమర్పించారు. నాటకాభివృద్ధికిని, చలనచిత్ర కళాభివృద్ధికిని వారు చేసిన అమోఘ సేవను కొనియాడి, ఆ రంగములో ఉత్సాహ పూరితులై అర్థిక స్తోమత లేనివారికి సహాయపడి కళాభివృద్ధికి తోడ్పడ కోరారు. సమితి సంయుక్త కార్యదర్శి శ్రీ మల్లేశయ్య 1960 నుండి సమితి కార్యకలాపాలను వివరించారు.

లలితకళాపరిషత్ కార్యదర్శి శ్రీ పి. ఎస్ కర్మ ఆనేక సంస్థల పరముగా శ్రీ నాగేశ్వరరావు దంపతులకు పట్టుశాలువ, పట్టు పుష్పములతో సన్మానించారు జిల్లాలోని పలు బది, ఏబది సంస్థలవారు పూలమాలలు గుచ్చములర్పించారు. రఘువీరబాబు యువ నాని ఒక చక్కని దంతపు బ్రోచరును, వీరం బాకును యువనాని కాశ్మీరు శాలవను బహూకరించారు. ధర్మవరం కళాసంఘమువారు నాగేశ్వరరావు ఆయిల్ పెయింటింగు నను సమర్పించారు. స్థానిక కళాశాల విద్యార్థి పద్మరత్నములు సమర్పించారు.

అనంతపురము పౌరులు తమ కొసగిన ఆప్యాయ సన్మానమునకు చూపిన ఆదరము నకు నాగేశ్వరరావు కృతజ్ఞత వెల్లడించారు. శ్రీ పురుషోత్తం అనేక రకముల అరుపుల అనుకరణమును ప్రదర్శించారు. శ్రీ గోపాలశర్మ పార్టీవారు లలితసంగీత కచేరి జరిపారు.

—:o:—

ప్రతిపక్షాల ఆందోళన

నాల్గవరోజున రాజధానిలో 7 గురి అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 10: అధికధరలకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ఆరంభించిన ఆందోళన నేడు నాల్గవరోజున 7 గురువ్యక్తులు అరెస్టు అయినారు.

హోల్డుసిటీలో కేపిటల్ దుకాణాల ఎదుట పై 7గురు ప్రదర్శకులు పికెటింగు జరుపుతుండగా పోలీసులు అరెస్టు చేశారు.

సాంగ్లీలో సంఘర్షణలు

290 మందికి గాయాలు

సాంగ్లీ, డిశంబరు 10: ఇక్కడి ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ల సంఘపు కార్యాలయం ముందు 5000 మంది కలుగ్గ సహకార సమితి కార్యకర్తలు ఎల్లెందాల ప్రదర్శన జరిపిన సందర్భంగా ఉదయం నుండి మధ్య రాత్రి సంఘర్షణలు సంభవించాయి. పూర్తిగాంపు పై పెద్ద పెట్టున తాళాలు కురిసింది.

పోలీసులు సమితి కార్యకర్తలను చెదరగొట్టడానికి 25 బాష్పవాయువు సంధ్యను ప్రయోగించారు. లాఠీ ఛార్జి జరిపారు.

దీనివల్ల ఘటితంగా 160 మంది పోలీసులతో సహా మొత్తం 290 మంది గాయపడ్డారు.

ఎనిమిది మంది పోలీసులను, 12 మంది ఇతరులను ఆసుపత్రులలో చేర్చారు.

రాష్ట్రవ్యాప్త సంఘటనలు, కొట్లాట సందర్భంగా పోలీసులు ఇంతవరకు 108 మందిని అరెస్టు చేశారు. అదనపుజిల్లా మేజిస్ట్రేటు ని షేధాజ్ఞలను జారీ చేశారు. ప్రదర్శకులు నేడు ఒక పెట్రోలు బంకు లూటచేసి 6వేల రూపాయలను అపహరించుకుని పోయారు.

60 వేల మంది కాంగ్రెసు కార్యకర్తలు చేకీయాంగ మంత్రి శ్రీ చవాన్‌ను పూరిగిస్తూ ఆ చౌకకు వచ్చారు.

బెంగాల్‌లో రాజ్యాంగ సంక్షోభం

కేంద్రనాయకులతో చర్చకు ఢిల్లీకి అతుల్యఘోష్ ఎయనం

కలకత్తా, డిసెంబర్ 10—రాష్ట్రంలో ఉత్పన్నమైన రాజ్యాంగ సంబంధమైన సంక్షోభాన్ని గురించి కేంద్ర నాయకులతో చర్చలు జరిపే నిమిత్తం ఎ. ఐ. సి. సి. కోశాధికారి శ్రీ అతుల్యఘోష్, పశ్చిమ బెంగాల్ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ప్రతాప్ చంద్ర చుందర్, శాసన సభ్యుడు శ్రీ సిద్ధార్థ శంకర్ రాయ్‌లు నేటి సాయంకాలం విమానంలో ఢిల్లీ వెళ్ళారు.

కేంద్ర హోజీ న్యాయశాఖమంత్రి శ్రీ అశోకసేన్ (ఎం.పి.)కూడా అదే విమానంలో వెళ్ళారు.

రాజ్యాంగ సంక్షోభంనుంచి బయటపడడానికి రాష్ట్ర కాంగ్రెసు నాయకులు ఒక సూత్రాన్ని కనుగొన్నారని, కేంద్ర నాయకులకు దానిని వివరిస్తారని పి.సి.సి. ప్రతినిధి చెప్పారు.

ఇదిలా వుండగా పశ్చిమ బెంగాల్ గవర్నర్ ధర్మవీర్ రేపు ఢిల్లీ వెడుతున్నారు. రాష్ట్ర శాసనసభ కార్యదర్శి శ్రీ పి. రాయ్ నిన్న ఢిల్లీ వెళ్ళారు.

పైలట్ల చాకచక్యం వల్ల తప్పిన విమాన ప్రమాదం

విశాఖ వెళ్లిన విమానాలు విజయవాడ రాక

హైదరాబాద్, డిశంబరు 10: విశాఖలో కోరమాండల్ ఎరువుల కర్మాగారానికి ప్రారంభోత్సవానికి, ప్యారీ కంపెనీ అధికారులను, కౌండరు ఆమెరికన్‌ను తీసుకొనివెళ్లే ఒక ఒక ఛార్టర్డు బి. ఎ. సి. డకోటా విమానాన్ని నేడు ప్రథమ పైలట్, కెప్టెన్ సెక్యేరాకడు నేర్పుతో, మనో నిబ్బరంతో సురక్షితంగా కిందకు దించారు

విశాఖపట్నంలో దట్టమైన మంచు మూలంగా ఒక గంట ఆకాశంలో తిరుగుతూ కిందికి విమానాందిగలేని స్థితిలోవున్నపుడు, ఇంజనులోపంవున్నట్టు పైలట్ గ్రహించారు. ఆ ఇంజనును స్విచ్ ఆపచేసి మిగిలిన ఒక ఇంజన్ సహాయంతో పైలట్ చాకచక్యంతో మధ్యాహ్నం వెళకు గన్నవరం విమానాశ్రయంలో సురక్షితంగా దించారు. ప్రయాణికులకు విమానంలో ఏర్పడిన లోపం తెలియజేశామని, వారు చాలా స్థిమితంగా వ్యవహరించారని కెప్టెన్ సెక్యేరా విలేఖరులకు తెలియజేశారు. హైదరాబాదునుంచి సహాయంగా మరో విమానం పంపించి, ఆ ప్రయాణికులను హైదరాబాదు తిరిగి వెళ్ళటానికి ఏర్పాటుచేయబడింది.

వాతావరణం సరిగాలేక మరో ఛార్టర్డు డకోటా విశాఖలో దిగలేక పోయింది.

ఈ విమానంలో విలేఖరులను తీసుకొని వెళ్ళారు. ఒక గంటసేపు ఆకాశంలో అటూ ఇటూ తిరిగిన మీదట పైలట్, కెప్టెన్ సమర్థత భద్రాన్ని నువరంతీసుకొనివెళ్లి అక్కడ దింపి వేశారు. ఎరువుల కర్మాగార ప్రారంభోత్సవానికి హాజరు కావలసిన పత్రికావిలేఖరులు ఆ ఉత్సవానికి హాజరు కాలేక పోయారు. ఇది చాలదన్నట్లుగా గన్నవరంలో ఒకచిన్నవెళ్ళి యాడకటా రెక్కకు తీసుకొని దాని కొద్దిగా నష్టం కల్గించింది. ఈ సాయంత్రం మరో విమానంలో విలేఖరులను హైదరాబాదు చేరుకొని తీసుకొని వచ్చారు.

గుంటూరులో ధన్వంతరి జయంతి

ఆయుర్వేద కళాశాల ఆధ్వర్యమున నిర్వహణ

గుంటూరు, డిశంబరు 1: శ్రీరంగాచార్య రావుమోహనఆయుర్వేద కళాశాలలో శ్రీధన్వంతరి జయంత్యుత్సవముల సందర్భంగా నిన్న సాయంత్రం వైద్యోపదేశ సభ జరిగింది. రవి ట్యుటోరియల్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ సి. సి. యస్. ఫణి అధ్యక్షత వహించారు. శ్రీ ఫణి తమ ప్రసంగంలో మనం భారతీయులం, మనది భారతదేశం అనే భావం తగ్గి పోతున్నదని, అన్ని ధనం త్యాగం చేయగలమేగాని దేశాన్ని త్యాగం చేయజాలమని అన్నారు. పాశ్చాత్యనాగరికత వ్యామోహం అనే సుడి గుండంలో భరుకుకొని వున్నామని ఇది దురదృష్టకరమని ఆయన అన్నారు. అన్నిభాషలకు మూలమైన సంస్కృతాన్ని అభివృద్ధి చేసుకోవలసిందుకు ఆయన్ను సిదారం వ్యక్తపరచారు. ఆయుర్వేదవిశిష్టతను శ్రీ ఫణి ప్రశంసించారు.

సంస్కృత కళాశాల అధ్యాపకులు శ్రీ కోగంటి సీతారామాచార్యులు మాట్లాడుతూ ఆధునికతతోపాటు ఆయుర్వేదం నిర్లక్ష్యం చేయబడుతున్నదన్నారు. ఆయుర్వేదం పంచమ వేదమని పేర్కొంటూ ప్రజలు దేశీయ వైద్యశాస్త్రాలను గౌరవించాలని కోరారు. విద్యార్థి సంఘం కార్యదర్శి సందర్భ సమర్పణ చేశారు. అనంతరం విద్యార్థులచే నాటికప్రదర్శన జరిగింది.



బెంగుళూరులో సైనిక సేవాదళాల పరేడ్, వారు గతంలో చేసిన సేవలకు, త్యాగాలకు చిహ్నంగా రాష్ట్రపతి డాక్టర్. జాకీర్‌హుసేను ఈనెల 8 వ తేదీన బహూకరించిన పతకం.

క్షామపరిస్థితిపై 13న రాష్ట్ర మంత్రివర్గం చర్చ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 10: ఆంధ్రప్రదేశ్ మంత్రివర్గం ఈ నెల 13వ తేదీన సమావేశమై, రాష్ట్రంలోని దారుణ అనావృష్టి పరిస్థితి సంబంధించిన నివేదికలను పరిశీలించేనుకొని, పెక్కుప్రాంతాలలో ఏర్పడిన దుర్భిక్షి ఎదుర్కొటి గురించి విపులంగా చర్చించగలదని తెలుస్తున్నది.

విశాఖపట్నంలోనూ పెక్కు కరువు పాడుడిన ప్రాంతాలలో పర్యటించి వచ్చిన రెవిన్యూ మంత్రి శ్రీ పి. వి. రాజు, తదితర మంత్రులు కూడా నివేదికలు అందజేశారు.

రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నెల్లూరు, గుంటూరు, రాయలసీమ ప్రాంతాలలోని దుర్భిక్షప్రాంతాలలో పర్యటించారు.

ఆంధ్ర, తెలంగాణా, రాయలసీమలోని కొన్ని జిల్లాలలో దుర్భిక్ష పరిస్థితి ఏర్పడినా ముఖ్యంగా నెల్లూరు, శ్రీకాకుళం, విశాఖపట్నంజిల్లాలలో కరువు పరిస్థితి తీవ్రంగా వున్నది.

ప్రణాళికా పథకాలక్రింద ప్రభుత్వం ఇంతవరకు తీసుకున్న చర్యలపై వచ్చిన నివేదికలను పరిశీలించి, స్వల్పకాల, దీర్ఘకాల ఫలితాల దృష్ట్యా ఒకటి తీసుకొనదగు చర్యలు గురించి మంత్రివర్గం నిర్ణయాలు తీసుకుంటుందని భావిస్తున్నారు.

రాష్ట్ర సెక్రటేరియట్ పునర్వ్యవస్థీకరణ పథకాన్ని కూడా పరిశీలిస్తుంది. సెక్రటేరియట్‌కు పని త్వరితంగాను, సమర్థవంతంగాను జరగడం అవసరమని పరిపాలనా సంస్కరణల సంఘం తన నివేదికలో సిఫారసు చేసింది.

సెక్రటేరియట్ పరిమాణం విషయం అసమానంగా పెంపొందించబడిందని, వివిధ శాఖల కార్యకలాపాలమధ్య సమన్వయం లేదని ఈ సంఘం తెలిపింది.

ఎమ్. టి. రాజు పథకం అనేపేరుతోగేట పంచాయతీరాజుపథకాన్ని ప్రభుత్వం ఆమోదించినందున కలెక్టర్ల పని భారంపెరిగినందున వివిధకార్యక్రమాల సమన్వయానికాను 20 జిల్లాల మరియు పట్టణాలలో 20 మంది సీనియర్ అధికారులను నియమించే అవసరం ఏర్పడింది. ఈ అధికారులను మంత్రివర్గం తన సమావేశంలో నిర్ణయించగలదని భావిస్తున్నారు.

—:o:—

ఉపాధ్యాయుల సమస్యలు

సాధ్యమైనంతో పరిశీలనకు ముఖ్యమంత్రి వాగ్దానం

విజయవాడ, డిశంబరు 4 : కేంద్ర ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ఉద్యోగులకు కూడా కరువుభత్యం ఎలవే విషయమై ముఖ్యమంత్రి శ్రీ కాసుబ్రహ్మానందరెడ్డిగారు సూత్రప్రాయంగా అంగీకరించారు. కాని రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను పరిశీలించి దీనిపై త్వరలో నిర్ణయం గైకొనగలమని ఉపాధ్యాయ ప్రతినిధులకు వాగ్దానం గావించారు.

ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమితుల, కృష్ణా జిల్లా టీచర్స్‌గిల్డ్ ఆధ్వర్యాన "తెలుగువిద్యార్థి" సంపాదకులు కొల్లూరి కోటేశ్వరరావుగారి నాయకత్వాన శ్రీ వి. ప్రభాకరరావు శ్రీ వి. విష్ణువర్ధనరావు సి. భుజంగరావుగార్లు ముఖ్యమంత్రి నేడు ఢిల్లీనుండి వచ్చిన వెంటనే ముఖ్యమంత్రి నివాసగృహం ఆనందవిలాసములో కలుసుకొని ప్రస్తుతం ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై విపత్ సత్రమును సమర్పించి చర్చలు గావించారు. ముఖ్యమంత్రిగారు వినతి పత్రములోని సమస్యలను సానుభూతితో పరిశీలించి తగు నిర్ణయం గైకొనగలమని, ఉపాధ్యాయుల వయోవధి విషయం కూడా 58 సం. గా వుంచడానికి చాలావరకు ప్రయత్నించామని, కాని రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా 55 సం. గా నిర్ణయించక తప్పలేదని, త్వరలో ఈ విషయమును పునరాలోచించి 58 సంవత్సరాలు ఉపాధ్యాయ సదవీ విరమణ వయస్సుగా నిర్ణయించడానికి ప్రయత్నించగలమని హామీ నిచ్చారు. ఈ ప్రతినిధి వర్గం విద్యామంత్రి శ్రీ వీరరాఘవులుగారిని, పంచాయతీరాజ్ మంత్రి శ్రీ ఎం. రామస్వామి గారిని, ఆయా శాఖల కార్యదర్శులను కలుసుకొని ఉపాధ్యాయుల సమస్యలను గూర్చి చర్చలు జరిపారు.

సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులకు ప్రభుత్వేతర పాఠశాలల్లో కూడా సెలెక్షన్ గ్రేడు అమలు జరుపుటకును, సదవీ విరమణ చేయవలసిన ఉపాధ్యాయులను ఈ విద్యా సమితులారాము పరకు చేతనస్థములేకుండా కంటిన్యూ చేయుటకు అందరూ ఎంగీకరించారు. ఎనికి తగిన చర్యలు వెంటనే జారీ చేయనున్నామని చెప్పారు.

పంచాయితీ సమితులలో ఉపాధ్యాయుల జీతాలు సక్రమముగా అందించడానికి బి. డి. వో. ల నుండి వివరాలు సేకరించి అందుకు అవసరమైన మొత్తమును సమకూర్చుటకు ప్రతి నెలా జీతాలు సక్రమముగా జరుగుతున్నదా లేదా అనే విషయమును పరిశీలించి, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అలవెన్సు కోత తగదని, ఉపాధ్యాయుల రెగ్యులరైజేషన్, ఇంక్రిమెంట్ డిక్లరేషన్, ప్రావిడెంట్ ఫండు స్కీములో చేర్చుకొనుట విషయమై అన్ని జిల్లాధికారులకు తగిన పత్రములు పంపించగలమని పంచాయతీరాజ్ శాఖామాత్యులు వాగ్దానం చేశారు.

—:o:—

ఖమ్మంజిల్లా విద్యార్థుల సమ్మె

విరమణ

ఖమ్మం, డిసెంబర్ 10: బోధనా సిబ్బందికి సంబంధించిన కొన్ని సమస్యలు పరిష్కరించుటకు నిరాకరించిన కారణంగా సైన్సుకాలేజి విద్యార్థులు గత ఆరు వారాలుగా సాగిస్తున్న ఆందోళన నేటితోనుండి విరమించాలని నిర్ణయించినట్లు ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎం. రవీంద్రనాథ్ నేడిక్కడ విలేఖరులతో చెప్పారు.

బోధనా సిబ్బంది పరిస్థితి తగ్గించి పట్టి సుముఖతను చేసిన ప్రకటన ఫలితంగా ఇంటర్మీడియట్ కాలేజీలోని అన్ని జిల్లాలలోని విద్యార్థులు సమ్మెను విరమించారు.

బెల్గాంలో 9 గ్రెనేడ్‌ల స్వాధీనం

బెల్గాం, డిసెంబరు 10 : నిన్న ఇక్కడ ఒక ఇంటిపై పోలీసు దాడి చేసి అనంతరం 9 గ్రెనేడ్‌లు, 998 డైనామైట్ కర్రలను స్వాధీనం చేసుకున్నారు. నిన్న [illegible]

మైసూరుకు బియ్యం దొంగ రవాణా

రెండు సంవత్సరాల్లో 13మంది అరెస్టు : ఎస్. ఐ. యు. దళం చర్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, డిశంబరు 10: మైసూరు రాష్ట్రానికి అక్రమంగా 7 క్వింటాలుల బియ్యం రవాణాచేయుటకు ప్రయత్నించారన్న ఆరోపణపై గురువారం రాత్రి యర్రగడ్డకు సమీపంలోవున్న పెట్లకురవు రైలుస్టేషనులో 5 గురు వ్యక్తులను అరెస్టు చేశారు.

ప్రత్యేక నేరపరిశోధకదళం పోలీసులు పట్టుకున్న వీరిని అరెస్టు చేశారు. డిప్టీ పోలీసు సూపరింటెండెంటు శ్రీ సి. హెచ్. పుట్టకార్జునరావు నాయకత్వంలో యీ దాడి జరిగింది.

గురువారంఉదయం మైసూరుజిల్లాలో ఒకచోట వైమూరురాష్ట్రపరిధిలోనున్న 20 క్వింటాలుల బియ్యంను లారీలపైన, రైలుద్వారా దొంగ రవాణా చేయ నెనికి ప్రయత్నించిన నేరానికి 8 మందిని నిర్బంధంలోనికి తీసుకొనటం జరిగింది. ఈ అరెస్టుకూడా పై పోలీసు బృందం వారే జరిపారు.

కంట్రోలు ధరలకు మించి అధికమైన రేటుకు సైకిళ్లు రిక్షాలు, బ్యాటరీలను విక్రయిస్తున్న ఆరోపణపై యిద్దరు వ్యక్తులను నిన్న నగరంలో అరెస్టు చేశారు.

పై 15 మంది అరెస్టు కాబడిన వ్యక్తులపైనా అత్యవసరవస్తువులచట్టం క్రింద ఛార్జి షీట్లు దాఖలు చేశారు. పోలీసులు అన్ని సందర్భాలలో పక్షపాతం స్వాధీనపరచుకొన్నారు.

—:o:—

పట్నా, డిసెంబర్ 9: 'భూసేన' ఆనేది ఏర్పాటై ప్రయోగాత్మక పెంచాలని కేంద్ర సమాచారశాఖామంత్రి శ్రీ కె. కె. షా అన్నారు. భారత సేవకు సమాజ సమావేశంలో మాట్లాడుతూ శ్రీ షా పై సూచన చేశారు.

"విశ్వతీర్థ నౌక"

బొగ్గుపిట్ట, డిసెంబర్ 10: విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిపింగ్ కంపెనీలో నిర్మితమైన 1250 టన్నుల డి. డబ్ల్యు. టి. విశ్వతీర్థ నౌకను భారత నౌకా సంస్థ అందజేశారు.

భారతనౌకాసంస్థ అధ్యక్షులు చేసిన ఏడవ నౌకలోనూ నౌకా కేంద్రం అందజేసిన ఆరవనౌక యిది.

ఇంతవరకు విశాఖ నౌకాకేంద్రం 47 నౌకలను తయారు చేసింది. వీటి మొత్తం బరువు 375000 డి. డబ్ల్యు. టి. లు.

అయూబ్, భుట్టోల మధ్యపచ్చన్న యుద్ధం

భుట్టోచే కొత్తపార్టీ స్థాపన: విచ్ఛిన్న కులనం

అణచివేస్తానని అయూబ్ హెచ్చరిక

న్యూఢిల్లీ, డిసెంబరు 10: పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్‌కు, మాజీ విదేశాంగమంత్రి జె. ఎ. భుట్టోకు మధ్య జరిగిన 'ప్రచ్ఛన్న యుద్ధం, ప్రారంభమైనట్లు కనిపిస్తున్నది.

ఈ ఇద్దరు నాయకులు సూటిగా పేర్కొనకుండా ఒకరినొకరు విమర్శించుకుంటున్నట్లు పాకు పత్రికలలో వస్తున్న వార్తలు తెలుపుతున్నవి.

శ్రీభుట్టో ఇటీవల ఒకపత్రికాగోష్ఠిలో మాట్లాడుతూ, అయూబ్ ప్రభుత్వం విదేశాలనుంచి అధిక మొత్తాలలో అప్పులు తీసుకుంటున్నదని, 1970నుంచి పాకిస్తాను సరిహద్దు కొట్ల రూపాయల పొదుపు అప్పులు చిల్లరవలసివుంటుందని చెబుతూ, తాను ఇటీవల ప్రారంభించిన ప్రజాపార్టీకి వ్యతిరేకంగా అధికారపార్టీ చేస్తున్న ప్రచారంపట్ల ప్రజలు అప్రమత్తులై వుండాలని హెచ్చరించారు.

ప్రస్తుత ప్రభుత్వంలో వున్న మంత్రులు ప్రజాస్వామ్యవాదులు "పాకిస్తాన్‌లో బ్రాహ్మణుడు"వంటివారని సామాన్య ప్రజలంకేసే గొప్పవారమన్న 'సాబ' చిహ్నం లేని భుట్టో విమర్శించారు.

ఆ మరునటి రోజున అయూబ్‌ఖాన్ ఒక ప్రకటన చేస్తూ, తూర్పు పశ్చిమ పాకిస్తానుల మధ్య విబేధాలు సృష్టించడానికి దేశంలో కొంతమంది విచ్ఛిన్నకులు ఆకస్మికంగా తలఎత్తారని దేశమంతటా బలీ యూనిట్ అన్న పద్ధతిని ప్రజలు కొనసాగిస్తున్నారని ఇట్టిపనిపట్ల ప్రభుత్వదృఢంగా వ్యవహరించగలదని హెచ్చరించారు.

భుట్టో నెలకొల్పిన పీపుల్స్‌పార్టీ (ప్రజాపార్టీ)ని తూర్పు పాకిస్తాను గవర్నర్ కూడా విమర్శించారు. ఈ పార్టీ నాయకులు పాకిస్తాను ప్రజలకు సిగ్గులు కాదన్నారు.

ఆ తర్వాత భుట్టో సుదీర్ఘ ప్రకటన చేస్తూ, ఆయన కొత్త పార్టీ లాగ్రు, పశ్చిమ పాకిస్తానులో అన్ని ప్రాంతాలలోను శాఖలు నిర్మించబడుచు విస్తరించగలదని తెలిపారు.

పీపుల్స్ పార్టీకి చైనాలోని అత్యధిక సభ్యులు లభిస్తున్నదని ముస్లింలీగ్ నాయకులు కొందరు చేసిన ఆరోపణలు నిజం కాదని భుట్టో ఖండించారు. బుద్ధి జీవిగల నాయకులే తమ పైనా, తన పార్టీ పైనా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు.

పాకిస్తానులో వచ్చే నూదవ ముఖ్యమైన పార్టీలోను ముస్లింలీగ్ పెద్దది. భుట్టో పీపుల్స్‌పార్టీ విద్యార్థులలో పలుకుబడి సంపాదించింది. 1970 లో రాబోవు ఎన్నికలలో అధ్యక్షుడు అయూబ్‌కి భుట్టో కూడా పోటీ చేయవచ్చునని భావిస్తున్నారు.

—:o:—

"విశ్వతీర్థ నౌక"

బొగ్గుపిట్ట, డిసెంబర్ 10: విశాఖపట్నంలోని హిందూస్థాన్ షిపింగ్ కంపెనీలో నిర్మితమైన 1250 టన్నుల డి. డబ్ల్యు. టి. విశ్వతీర్థ నౌకను భారత నౌకా సంస్థ అందజేశారు.

భారతనౌకాసంస్థ అధ్యక్షులు చేసిన ఏడవ నౌకలోనూ నౌకా కేంద్రం అందజేసిన ఆరవనౌక యిది.

ఇంతవరకు విశాఖ నౌకాకేంద్రం 47 నౌకలను తయారు చేసింది. వీటి మొత్తం బరువు 375000 డి. డబ్ల్యు. టి. లు.

తక్కువ ఖర్చులో అధిక పంటలను

పొందుటకు మా

ఈగిల్ బ్రాండ్

* ఎన్. పి. కే. మిక్చర్ &
* సూపర్ ఫాస్ఫేట్
* పి. హెచ్. సి. ఎండ్రిన్ పెస్టిసైడ్స్ మరియు
* కెమికల్ ఫర్టిలైజర్లు

అడిగి తీసికొనండి.

BANGALORE FERTILISERS

(అమోనియం సల్ఫేట్ మరియు యూరియా మా సేల్స్‌ఏజెంట్లకు కాంట్రాక్టు సప్లయి చేయబడును)

ముందుగా డబ్బు చెల్లించి, స్టాకు చేసికొనగల అమ్మకం యేజెంట్లు కావలెను.

ఇంగ్లీషులోనే ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాయండి.

ఉత్పత్తిదారులు:—

బెంగుళూరు ఫెర్టిలైజర్సు,

నెం. 126, 36 వ క్రాస్, 6 వ మెయిన్ రోడ్,

IV వ బ్లాక్, జయనగర్,

బెంగుళూరు—11.



'ఉపసంహరించిన ఆంక్షలను తిరిగి విధించే ప్రశ్నే లేదు'

షేక్ అబ్దుల్లాకు అధికారుల స్పష్టీకరణ

న్యూఢిల్లీ, డిశంబరు 10: జాగ్రత్తగా పరిశీలించిన మీదట గత శుక్రవారంనాడు ఉపసంహరించిన ఆంక్షలను తిరిగి విధించే "ప్రశ్న" లేదని ఢిల్లీ డిప్యూటీ కమిషనర్ శ్రీ బి. ఎస్. టాండన్ నేడు షేక్ అబ్దుల్లాకు తెలియ పరిచారు.

శ్రీ టాండన్, శ్రీ అబ్దుల్లాకు ఒక లేఖను వ్రాస్తూ, డిసెంబర్ 8 వ తేదీ ఉత్తర్వులో [illegible] లక్ష్యాలు అదుపులో లేవు [illegible] ప్రభుత్వం అవసరమని భావించినందువల్ల మునుపటి ఆంక్షలను నిలిపివేయడం జరిగినదని ఆయన చెప్పారు.

ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అనంతపు త్రిగా వుంటున్నాయని, అందుచేత తమకు పూర్తి స్వేచ్ఛను ఇవ్వవలసి కోరుతూ అబ్దుల్లా నిన్న వ్రాసిన లేఖకు ఇది ప్రత్యుత్తరం.

శ్రీ కొలూరి కోటేశ్వరరావు

శాసన మండలికి కృష్ణాజిల్లా టీచర్స్ గిల్డ్ అభ్యర్థి

బందరు, డిసెంబరు 9—కృష్ణాజిల్లా ఉపాధ్యాయ నియోజక వర్గంనుంచి శాసన మండలికి జరుగబోవు ఎన్నికకు ఉపాధ్యాయుల గిల్డు తరపున శ్రీ కొల్లూరి కోటేశ్వరరావును అభ్యర్థిగా నేడు ఎన్నుకున్నారు.

గిల్డు సమావేశంలో మొదట ఈ విషయంపై కొంత వాడీ వేడి వాదాలు జరిగాయి. సమావేశానికి శ్రీ ఉమా రామలింగయ్యగారి అధ్యక్షత వహించారు.

1968 మార్చినుంచి 17 సంవత్సరాల లోపు పదుకున్నవారు సి. ఎల్. ఎల్. సి. పరీక్షకు కూర్చోరాదని ప్రభుత్వం జారీ చేసిన ఉత్తరువు ఉపసంహరణ జరగాలని కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు (స్వ.వి.)

ఖమ్మంజిల్లా విద్యార్థుల సమ్మె

విరమణ

ఖమ్మం, డిసెంబర్ 10: బోధన సిబ్బందికి సంబంధించిన కొన్ని సమస్యలు పరిష్కరించుటకు నిరాకరించిన కారణంగా సైన్సుకాలేజి విద్యార్థులు గత ఆరు వారాలుగా సాగిస్తున్న ఆందోళన నేటితోనుండి విరమించాలని నిర్ణయించినట్లు ఖమ్మం జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎం. రవీంద్రనాథ్ నేడిక్కడ విలేఖరులతో చెప్పారు.

బోధనా సిబ్బంది పరిస్థితి తగ్గించి పట్టి సుముఖతను చేసిన ప్రకటన ఫలితంగా ఇంటర్మీడియట్ కాలేజీలోని అన్ని జిల్లాలలోని విద్యార్థులు సమ్మెను విరమించారు.

బెల్గాంలో 9 గ్రెనేడ్‌ల స్వాధీనం

బెల్గాం, డిసెంబరు 10 : నిన్న ఇక్కడ ఒక ఇంటిపై పోలీసు దాడి చేసి అనంతరం 9 గ్రెనేడ్‌లు, 998 డైనామైట్ కర్రలను స్వాధీనం చేసుకున్నారు. నిన్న [illegible]

గంటల పంచాంగం

(శ్రీప్లవంగనామ సం. మార్గశిర శు. ఏకాదశి 1967 సం. డిశంబరు 12 మంగళవారం
మంగ: ఏకాదశి: సా. 7.50 అశ్విని తె. 5.46. వర్జ్యం: రా. 1.15 మొదలు 3.4 వరకు
1967 సం. డిశంబరు 13 బుధవారం: బుధ: ద్వాదశి: రా. 10.33, భరణి: పూర్వా, వర్జ్యం: సా. 4.36 మొదలు 5.24 వరకు.

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
నరవర యప్రియము తన మనంబునకు దా
నొరులకు నది సేయకునికి
పరాయణము పరమ ధర్మ పథములెల్లన్
(మహాభారతము)

శ్రీప్లవంగనామ సం. మార్గశిర శు. ఏకాదశి
మంగళవారం

ఎరువుల ఉత్పత్తి

—:o:—

ఎరువులయొక్క ప్రయోజనము, వానిని గూర్చిన ఎరుకరైతులలో అధికం అయింది. ఎరువులువేస్తే పంటలు అధికంగా పండుతాయన్న తెలివిడి కలిగింది. పంటలు అధికంగా పండినందువల్ల రైతుకు లాభంకలుగడమేగాక, దేశానికికూడా మేలు ఒనగూడుతుంది. ముఖ్యంగా అనావృష్టితో బాధపడే దేశంలో పంటలను అధికంగా పండించవలసిన అవశ్యకత ఉంది. ఈ విషయం తెలిసికూడా ఎరువుల కర్మాగారాల నిర్మాణవిషయంలో కేంద్రప్రభుత్వం అనేక కారణాలవల్ల అశ్రద్ధచేస్తూవచ్చింది. కొంతకాలం క్రిందట ఈకర్మాగారాల నిర్మాణవిషయం పెద్దతగాదాగా పరిణమించివున్న సంగతిని గుర్తు చేసుకొంటే, మనం ముఖ్యమైన విషయాల విషయములో, విషయం తెలిసికూడా ఎంతగా ఏమరుతూ వస్తున్నదీ తెలుస్తుంది.

దేశానికి ఎరువులు అవసరమైనప్పుడు, ఆ ఎరువుల ఉత్పత్తికి అవసరమైన సప్లా ముందులైనవి ఎక్కడనుంచిరావాలిఅన్నది పెద్ద సమస్య కారాదు అదేవిధంగా ఆకర్మాగారాల తాత్కాలిక యాజమాన్యం విషయం కూడా తగాదాలకు గురికారాదు. వీనివలన పనులు జరగక, విదేశాలనుంచి ఎరువులు తెప్పించుకోవలసిన అవసరం పెరిగి, అవి సరిగ్గా అందక, అందినా సరిగ్గా పంపిణీ కాక, అనేక రకాల సమస్యలు ఏర్పడడానికి ఆస్కారం ఏర్పడుతున్నది.

ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు అవసరమైన్న ఎరువులను సరఫరా చెయ్యలేకుండా ఉంది. కోటాలప్రకారం సరిగ్గా పనిచెయ డంలేదు ఉన్న ఎరువులను సరిగ్గా పంపిణీ చేస్తే, చాలా కలిసి వస్తుందని వాదించే వారు ఉన్నారు.

ఎరువుల కర్మాగారాలకు అవసరమైన యంత్రాలను సౌకర్యంగా దిగుమతి చేసుకోనేందుకు వీలుగా దిగుమతి సుంకాలను తగ్గించాలనేవారు కూడా ఉన్నారు. ఇటువంటి వివాదాలతో అసలు పనులుమాత్రం జరగడం లేదు.

ఈ పరిస్థితిలో విశాఖపట్టణంలో కోరమండల్ ఎరువుల కర్మాగారం నిర్మాణం కావడం, దానికి భారతీ ఆంధ్రప్రధాని శ్రీ ముఖర్జీచేత ప్రారంభోత్సవం జరపడం ఎంతైనా ముదావహం మరియవిషయంఇచ్చటంతో సంబంధించే విషయాలు రెండు మూడుఉన్నాయి ఆంధ్రప్రదేశ్ లో ఒక పెద్ద పరిశ్రమ అంటూ ఏర్పడటం ఇదే మొదలు. అది కూడా రాష్ట్రంయొక్క అవసరాలను తీర్చే ఎరువుల కర్మాగారం కావడం సందర్భోచితంగా ఉంది. ఇది చాలా పెద్ద కర్మాగారం. ఇందులో సాలుకు 7 లక్షల 60 వేల టన్నుల అమ్మోనియం ఫాస్ఫేటు, 16వేల 500 టన్నుల యూరియా ఉత్పత్తి అవుతాయి. 80 లక్షల మంది ప్రజకు సరిపోయే ఆహార ధాన్యాలను పుష్కలంగా పండించడానికి ఈ ఎరువులు సరిపోతాయి. ఆహారధాన్యాల ఉత్పత్తి 15లక్షల టన్నులదాకా పెరుగుతుంది. సాలుకు 25 కోట్ల రూపాయల విదేశీద్రవ్యం కలిసి వస్తుంది.

ఈ కర్మాగార నిర్మాణానికి ఏమి ఇంకా మరికొన్ని ఎరువుల కర్మాగారాల నిర్మాణాని కేమి అమెరికా ప్రభుత్వము ప్రయివేటు సంస్థలు కూడా సహాయం చేస్తున్నాయి బొంబాయి దగ్గర ట్రాంబేవద్ద ఎరువుల కర్మాగారానికి అమెరికా సహాయం చేసింది. మద్రాసు దగ్గర నిర్మాణంకాన్నున్న ఎరువుల కర్మాగారానికి ఆ దేశం ప్రయివేటు సంస్థలు ప్రభుత్వముకూడా సహాయం చేస్తున్నాయి. విశాఖపట్టణంలో కోరమండల్ కర్మాగారానికి ప్రారంభోత్సవం చేస్తూ ఉపప్రధాని శ్రీమొరార్జీ అమెరికావారు సమకూరుస్తున్న ఈరకంసహాయంవల్ల కృతజ్ఞతను తెలపడం గమనించవలసిన విషయం.

ఈ ప్రారంభోత్సవ సందర్భంలో ఉపప్రధాని శ్రీ దేశాయ్ దేశంలో మరికొన్ని ఎరువుల కర్మాగారాలు ఏర్పడే అవకాశం ఉన్నదని అన్నారు. ఆ అవకాశం యొక్క స్వరూపాన్ని ఆయన వివరించారు. ఇప్పుడు కొన్నికొన్ని ఎరువుల కర్మాగారాలు ప్రభుత్వంవారి ఆలోచనలో ఉన్నాయి దీనిలో ముఖ్యమైనవి - అమెరికాలోని సహకారసంస్థల సహాయంతో నిర్మించడానికిసంకల్పించబడినటువంటివి అయితే అమెరికా సహకారసంస్థల ప్రతిపత్తులు, మన దేశంలోనిసహకారోద్యమంశక్తి సామర్థ్యాలను శంకించినలక్షణం స్పష్టంగా అవుతున్నది. ఈ విషయాన్ని ఇట్లా ఊచినా ఆ కర్మాగారాలకు స్థల నిర్ణయం విషయంలోకూడా కొన్నికొన్ని వేదీలు వచ్చినన్నాయి. ఆంధ్రప్రదేశ్ లో అటువంటి కర్మాగారం ఒకటి నిర్మాణం కావచ్చునన్నారు. తర్వాతి ఏ కారణం చేతనో ఆ ఆలోచనవదులుకొనబడినట్లు చెప్పబడుతూ వచ్చింది. నిజం ఆలోచిస్తే, వ్యావసాయికంగా ప్రధానమైనరాష్ట్రంలో ఎరువుల కర్మాకారాలు నిర్మాణం కావాలి. అంతేగాక దేశంలో అన్ని మూలలకు అందుబాటులో ఉండగల ప్రాంతం ఇటువంటి కర్మాగారాల నిర్మాణానికి ఉచితమైన స్థానం. ఇట్లా ఆలోచిస్తే ఆంధ్రప్రదేశ్ కన్నా, దేశ మధ్యభాగం ఇంకొకటి లేదు. పైగా దేశంలో ఎరువులను అధికంగా వాడకంచేసే రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటి ముఖ్యమైనది.

ఇప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టుక్రింద కొత్త నేలలు సాగులోనికి రావడం. గొట్టపు బావులు. లిఫ్ట్ ఇరిగేషన్లు, తదితరమైన ఇరిగేషను మధ్యరకం ఇరిగేషన్ పనులవల్ల మరికొన్ని భూములు సాగుకావడం దీని మూలంగా ఎరువుల వాడకం ఇప్పటికన్నా ఎంతో పెరిగిపోతుంది. అందువల్లనే ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి ఆంధ్రప్రదేశ్ లో ఇంకో ఎరువుల కర్మాగారాన్ని ప్రభుత్వరంగంలో నిర్మించాలని కోరడం జరిగింది. కేంద్రప్రభుత్వం ఈ కోర్కెను మన్నిస్తుందనే ఆశించవచ్చు. ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ లో కేంద్రంపట్ల అదోరకమైనభావం ఆంధ్రప్రదేశ్ ను ఉపేక్షచేస్తున్నదన్న భావం ఒకటి వ్యాప్తిలోనికి రావడమేగాక, బాగా బలపడిపోతున్నది. అధికారంలో ఉన్నవారుకూడా ఈ ఉపేక్షను గురించి బాహాటంగామాట్లాడుతున్నారు. ఈ అవ్యవస్థను తొలగించాలిలంటే,ఆంధ్రప్రదేశ్ లో ఒకటి రెండు పెద్ద పరిశ్రమలనే గాక, రాష్ట్రంలో వ్యవసాయ అభివృద్ధికి అత్యంత ఆవశ్యకమైన ఇంకో ఎరువుల కర్మాగారాన్ని కేంద్రప్రభుత్వం ఈ రాష్ట్రంలో నిర్మించవలసి ఉంటుంది.

అణ్వస్త్రరాజ్యాలతో తగాదా

అణ్వస్త్రవ్యాప్తి నిరోధక ఒప్పందం విషయమై భారతీ ఎటూతోచని స్థితిలోఉన్నది. దానున్న వారాల్లో అమెరికా, రష్యాలు ఒప్పందయొక్క ముసాయిదాను, సమర్పించి జెనీవాలో సమావేశమయ్యేపద్దెనిమిదిరాజ్యాల నిరాయుధీకరణ సభకు సమర్పించడానికి సిద్ధం అవుతుండే వేళ ఈ విషయం విస్తారంగా వెలుగులోకి వస్తుంది.

అణ్వస్త్రరహిత రాజ్యాలు అణ్వస్త్రాలను ఉత్పత్తిచేసుకునే స్వేచ్ఛను వదులుకోవాలని అణ్వస్త్ర రాజ్యాలు కోరేపక్షంలో అని క్రమేపీ సమస్త అణ్వస్త్రాలు లేకుండా చేసుకోవాలని పద్దెనిమిది రాజ్యాలు అణ్వస్త్రరాజ్యాలు ఒప్పందంలో ప్రకటించాలని అణ్వస్త్ర రహితరాజ్యాలు కోరి ఉన్నాయి. సమస్త ప్రజలే ముసాయిదాలో అణ్వస్త్ర రహిత రాజ్యాల కోర్కెను లెక్కలోకి తీసుకుంటారని తెలుస్తున్నది.

నిరాయుధీకరణను గురించి అణ్వస్త్ర రాజ్యాలు ఏం చెప్పినా ప్రాతిపదికంగా భారత మధ్యలో మార్పు ఉండదని న్యూఢిల్లీలో అణు వ్యవహారాల శిఖరాలకోకరు తెల్పారు.

న్యూఢిల్లీ వైఖరి భద్రమైనది, స్పష్టమైనది. అకస్మాత్తుగా అణ్వస్త్రరహిత రాజ్యాలపై అణ్వస్త్రదాడి జరిగేపక్షంలో వాటిని రక్షించడానికి అణ్వస్త్రరాజ్యాలు పూనుకోవాలి. అందుకు నమ్మదగిన ఏర్పాటుఉండాలి. అందుకు అణ్వస్త్రరాజ్యాలు అంగీకరిస్తేనే అణ్వస్త్ర ముసాయిదాపై సంతకాలు పెట్టడం భారత్‌కు సాధ్యంకాదు.

ఇటీవల వాషింగ్టన్‌లో, మాస్కోలో జరిగిన ప్రయత్నాలను బట్టిచూస్తే భారతదేశపు పట్లు అమెరికన్లుకాని, రష్యన్లుకాని కించిత్తుగా మారినట్టు కనిపించడంలేదని తెలుస్తున్నది. అణ్వస్త్ర రహిత రాజ్యాలకు సహాయం చేసే ఉద్దేశం అణ్వస్త్ర రాజ్యాలకు ఉన్నట్టు వక్కరాజ్య సమితిలో ప్రకటన చేస్తే అణ్వస్త్ర రహిత రాజ్యాలకు అభయం ఇవ్వటానికి సరిపోతుందని వారు భావిస్తున్నారు.

మనకు అణ్వస్త్రాలను ఉత్పత్తి చేసే ఉద్దేశం లేదు. ఈ విషయాన్ని ఎన్నోసార్లు వాక్రుచెప్పటం జరిగింది. మరి అణ్వస్త్రాలనుఉత్పత్తి చేసుకునే స్వేచ్ఛనువదులుకునేట్టు భారత అధికారులను ఒప్పించటానికి ఇటువంటి చర్య సరిపోదు.

ఒక ఉన్నతాధికారి నాతో యిలా అన్నారు: "అణ్వస్త్రాలను ఉత్పత్తి చేసుకునే స్వేచ్ఛను మాచేత ఉపయోగించుకునే స్వేచ్ఛకూడా అణ్వస్త్ర రాజ్యాలకే వుండటానికి వీల్లేదు. అణ్వస్త్రసంపంలో కూడా భారత్ 'రేసులో' పుట్టాన్ని చేరుకున్నట్టు వారు గుర్తించాలి. ప్రభుత్వం లేదు తనవాదాన్ని పూర్తుకుంటే భారతశాస్త్రజ్ఞులకు అణ్వస్త్రాలను ఉత్పత్తి చేయటం సాధ్యమౌతుంది.

"ఇంతకీ సమస్య ఇందోప్పుడప్పుడు తెలియచ్చు కోవటంకోసం మనవరక్షణను పణంగాపెట్టలా?,,

భారత్‌కు చైనా అణ్వస్త్రదాడి ప్రమాదం ఉన్నదనే ఉద్దేశాన్ని తేలికచేసి చూడటానికి అమెరికన్లు, రష్యన్లు ప్రయత్నిస్తున్నారు. ఈ విషయమై కూడా అధికారి ఇంత దృఢంగాను మాట్లాడారు.

చైనా అణ్వస్త్ర బలాన్ని గురించి మరీ అతిశయోక్తులు చెప్పుకుంటున్న మాట నిజమే అయినా తమ అణ్వస్త్ర సామర్థ్యాన్ని పెంచుకోవటానికి చైనీయులకు ఎంతోకాలం పట్టదని ఇప్పుడు పుష్టిమైందని ఆయన అన్నారు.

భారతీయంటి దేశాలు ఈ ఒప్పందానికి ఒప్పుకోక పోతే తాము ఎటువంటి చర్యలు తీసుకోవచ్చునో చెబుతూ, జెనీవాలోను, సమితిలోను పశ్చిమ దేశాలు ఉత్పన్న వర్గాల వారు ప్రస్తుతం చేస్తున్న గొడవను చూసి రాజకీయ వ్యాఖ్యానాలు కలవర పడుతున్నారు.

అణ్వస్త్ర రహిత రాజ్యాలకు అణ్వస్త్ర రాజ్యాలు ఇంక సాంకేతిక సహాయం యివ్వకూడదనేది ఈ చర్చలలో ఒకటి కావచ్చును.

ఇటువంటి బెదిరింపు శుద్ధ బ్లఫ్‌కుమెయిల్ అని భారతీయ అధికారులు భావిస్తున్నారు. అణు విద్యుదుత్పాదక యంత్రాలకు రూపకల్పన కావించటానికి, వాటిని నిర్మించటానికి భారత్‌కు, ఇతర నిబంధ దేశాలకు రష్యన్లు ఒకే ఒక పోటీని యివ్వగల్గారు. అణ్వస్త్రదాడి జరిగే పక్షంలో దాడికి గురైన దేశానికి సాయం పడటానికి తాము ఐక్యరాజ్య సమితి యంత్రాంగాన్ని ఉపయోగిస్తామని వారు వాగ్దానం చేశారు. ఇటువంటి సహాయానికి ధ్రువీకరణ ప్రతిపాదికపై వాగ్దానం యివ్వలేమని వారు వివరించారు.

ఈ పోటీని ఎవరూ తీవ్రంగా పట్టించుకోవటంలేదు. అణ్వస్త్ర దాడి జరిగితే జరిగే నష్టమేదో అంగే పోతుంది. ఆ పైన సమితి తీర్గ కూర్చుని చేసే సహాయం ఏం ఉంటుంది? సహాయ కార్యకలాపాల్లో సమితి యంత్రాంగం నెమ్మదిగా, తీరికగా వ్యవహరిస్తుందని భావిస్తున్నారు.

రష్యా ఇచ్చిన పోటీ ఏరారీ తత్వాన్ని సూచించే ఫ్లాగా ఉన్నదని న్యూఢిల్లీలో కొన్ని వర్గాల వారు భావిస్తున్నారు.

ఇది యిలా ఉండగా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక ఒప్పందంలోని భాగంగా తొలిదశలో అణ్వస్త్ర నిరాయుధీకరణపై ఒప్పందానికి రావాలి భారత్, ఇతర నిబంధ రాజ్యాలలోపాటు గొప్ప అణ్వస్త్ర రాజ్యాలను వత్తిడి చేస్తుంది.

అణ్వస్త్ర దాడి నుండి రక్షణ ఉండాలనే విజయంలో మరో మూడవ వచ్చింది. ఈ మూడవదు కేవుడా చెసింది. రక్షణ ప్రయోజనాలకు భారత్, తదితర అణ్వస్త్ర రహిత రాజ్యాలు సమిష్టిగా దురాక్రమణ నిరోధక ఒప్పందం చేసుకోవాలన్నది ఈ మూడవలోని సారాంశం.

ఈమూడ్గం భారత్‌కు కాని, ఇతరనిబంధ దేశాలకు గాని అంగీకారం కాదు. ఇటువంటి దురాక్రమణ సంబంధించిన సమస్య మాత్రమే కాదు. దానికి రాజకీయాలతో కూడా సంబంధం ఉన్నది.

అణ్వస్త్ర రాజ్యాలు, అణ్వస్త్ర రహిత రాజ్యాల యొక్క విధులు ఏమిటో చర్చించటానికి సైతం అణ్వస్త్ర రాజ్యాలవారు సిద్ధంగా లేరు. ఈ స్థితిలో నిబంధ దేశాలు కొత్త రక్షణ ఒప్పందాలు చేసుకుంటాయని యుద్ధ కూటములలో చేరిన రాజ్యమేదీ ఎదురు చూడరాదు.

ఈ విధంగా రానున్న వారాలు భారత విధాన నిర్ణేతలకు జటిలమైన ప్రాధాన్యం కలిగిఉంటాయి.

అసలు భయం ఏమిటంటే ఈ ముసాయిదా విషయంలో ప్రతిష్టంభన ఏర్పడితే దానిని సమితి నిరాయుధీకరణ సంఘానికి ఉదహరించాల్సి రావచ్చును. ఈ సంఘంలో నిజానికి సమితి సర్వ ప్రతినిధి సభ యావత్తూ ఉన్నది. ముసాయిదాను ఈ సంఘానికి ఉదహరించడం జరిగితే అది నెలలకు నెలలు తీసుకోవచ్చును.

శ్రీ ప్రకాశ్ చంద్ర

నికి లేక విద్యుత్కేంద్రాలకు ఇంధనాన్ని ఉత్పత్తి చేయటానికి, ఏదేశ సహాయాన్ని బహుశక్తుల్లగా తీసుకునే ఘట్టాన్ని అప్పుడే భారత దేశం చేరుకున్నది.

ముసాయిదాపై సంతకాలు పెట్టడానికి భారత్, తదితర నిబంధ దేశాలపై ప్రస్తుతం రుణం సహాయం యిస్తున్న రాజ్యాలు పత్తిడి కూడ పెంచుతాయి.

ఇటువంటి పత్తిడి అమెరికా నుండి, రష్యా నుండి కూడా రావచ్చును.

ప్రపంచ శాంతి ప్రయోజనం దృష్ట్యా భారత్ తప్పకుండా సంతకం పెట్టాలని రష్యన్లు అమెరికన్లన్నా గట్టిగా భావిస్తున్నారు. భారత్ ఈ విషయంలో ముందరజ చేయకపోతే మిగిలా నిబంధ దేశాలు ముసాయిదా పై సంతకాలు పెట్టడం మానివేసి ఒప్పందం వల్ల ప్రయోజనం లేకుండ చేయవచ్చునని వారు భయపడుతున్నారు.

భారతదేశంలో పాటు ఇండోనీసియా, సమైక్య అరబ్ రిపబ్లికు మరియు ఆఫ్రికన్ రాజ్యాలు, పాకిస్తాన్ సైతం ముసాయిదాపై సంతకాలు చేయటానికి అంగీకరించకపోవచ్చునే సూచనలు కనబడుతున్నాయి.

కాంగ్రెస్ పార్టీలోని శాసన సభ్యుల పార్టీ వార్షికోత్సవం. ఉత్తరప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లలో కాంగ్రెస్ ప్రభుత్వాలు పడిపోయాయి. అల్వార్గా యునైటెడ్ ఫ్రంటులో పార్టీల మార్పిడివలన పశ్చిమబెంగాల్, పంజాబ్‌లలో ఆ ప్రభుత్వాలు పడిపోయాయి. బీహార్‌లో కాంగ్రెస్ శోషిత్‌లో సంయుక్త పక్షానికి శాసనసభలో మెజారిటీ వచ్చినదని చెబుతున్నారు. ఆ విషయం పై లేఖలో రాలేదు.

హర్యానాలో శాసనసభ్యుల పార్టీల మార్పిడి బహిరంగా జరిగిన ఫలితంగా, రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలనతప్ప గత్యంతరం లేదని గవర్నర్ భావించారు.

మణిపూర్‌లో గత సార్వత్రిక ఎన్నికల అనంతం ఏడుగురు ఇండిపెండెంటు సభ్యులు తమ పార్టీలో చేరిన తరువాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేక పోయింది. అయితే తరువాత 10 మంది కాంగ్రెస్ సభ్యులు పార్టీ నుండి విడిపోయి యునైటెడు ఫ్రంట్ స్థాపించినందునకాంగ్రెసుప్రభుత్వంపడిపోయింది. ఆ పిమ్మట ఒకవిడిపోయిన కాంగ్రెస్ సభ్యుడు తిరిగి పార్టీలో చేరటంవలన శాసన సభలో కాంగ్రెస్ యునైటెడు ఫ్రంట్‌లకు శాసనసభలో సమానబలం ఏర్పడింది.

అప్పుడు గవర్నర్ వీరేంద్రమిషన్‌స్వయంగా పరిపాలన స్వీకరించారు. ఇటీవలనే నిడిపోయిన 10మంది కాంగ్రెసువారిలోను 8 మంది తిరిగి పార్టీలో చేరటానికి దరఖాస్తు పెట్టుకున్నారు. అందుచేత త్వరలో మెజారిటీ వున్నదని, ప్రభుత్వస్థాపనకు అవకాశం యివ్వాలనీ కాంగ్రెస్ కోరుతున్నది.

మధ్యప్రదేశ్‌లో 66 మంది శాసన సభ్యులు పార్టీలు మార్చటం వలన రంగంలోకి రాష్ట్రపతి రాష్ట్రపాలన అయి ది. తత్ఫలితంగా రాష్ట్రంలోని పి. పి. మిశ్రా మంత్రివర్గం పడిపోయింది. దీనితో స్థానం అక్రమించుకున్న ఉత్తర ప్రదేశ్‌లో 62 మంది శాసన సభ్యులు పార్టీ మార్చటం వలన పి. పి. పంత్ మంత్రివర్గం పడిపోయి (శ్రీ చరణ్‌సింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మిశ్రమ మంత్రివర్గం అధికారంలోకి వచ్చింది. సహచరులతో స్వయంగా కాంగ్రెస్ నుంచి విడిపోయి ప్రతిపక్షాలలో కలిశారు.

పంజాబులో సంత్ అకాలీలకు చెందిన తొమ్మిదిమంది, మాస్టర్ అకాలీలకు చెందిన ఒకరు, మరికొంతమంది ఇండిపెండెంటు సభ్యులు ఎక్కువమంది నుండి విడిపోయిన కారణంగా గుర్నాంసింగ్ మంత్రివర్గం పడిపోయి కాంగ్రెస్ బలంతో గిల్ మంత్రివర్గం ఏర్పడింది.

పశ్చిమబెంగాల్‌లో మంత్రాంగ్రెస్ నుండి 11 మంది, నలుగురు పి.ఎస్.పి., కొంతమంది ఇండిపెండెంట్లు యునైటెడ్ ఫ్రంట్ నుండి విడిపోయిన ఫలితంగా అజయ్ మంత్రివర్గాన్ని గవర్నరు బర్తరఫు చేశారు. కాంగ్రెస్ బలంగా ఘోష్ మంత్రివర్గం ఏర్పాటు అయింది.

శాసనసభ్యుల పార్టీల మార్పిడిలో హర్యానారు ప్రత్యేక స్థానం ఇచ్చింది. హర్యానా శాసన సభలో సభ్యుల సంఖ్య 79 కాగా, వీరిలో 30 మంది 3, 4 సార్లు కూడా పార్టీలు మారారు. దీంతో "ఆయారామ్, గయారామ్" అన్న సూక్తి రాష్ట్రమంతటా వ్యాపించింది.

ఒక్క కాంగ్రెస్ పార్టీ సభ్యులు మాత్రమే పార్టీనుండి విడిపోవటంకాదు. అనేక పార్టీల నుండి సభ్యులు కాంగ్రెస్‌లో చేరారు. మొట్టమొదట రాజస్థానుశాసనసభలో కాంగ్రెస్‌కు మెజారిటీ లేదు. స్వతంత్రపార్టీనుండి 13 మంది, జనసంఘం నుండి యిద్దరు ఇండిపెండెంట్లు కాంగ్రెస్‌లో చేరటంవలన శాసనసభలో కాంగ్రెస్‌కు మెజారిటీ లభించింది.

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు ఎన్నికలలో ఘనమైన విజయం లభించింది. ఇండిపెండెంట్లుగా ఎన్నికైన 31 మంది కాంగ్రెసులో చేరారు. ఒక స్వతంత్రపార్టీ సభ్యుడు కూడా కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్‌లోనుండి విడిపోయిన వారు సాధారణంగా తమంతటతమే ఒక కొత్తపార్టీని స్థాపించటం ప్రతి రాష్ట్రంలోనూ కనిపిస్తున్నది. ఇటువంటి వర్గాలను కలిపి అఖిల భారతస్థాయిలో భారతీయ క్రాంతిదళ్ అనే పార్టీని ఏర్పాటు చేయాలని ప్రయత్నాలు జరిగాయి. అయితే ఈ ప్రయత్నాలు ఇంతవరకు సఫలీకృతం అయినట్లు తోచదు.

కాంగ్రెస్‌లోనుండి సభ్యులు విడిపోవటానికి మంత్రివర్గ నిర్మాణంలో నాయకుల మధ్య విభేదాలు రావటమే కారణం.

పంజాబ్, హర్యానా రాష్ట్రాలలో ప్రధాన కోటాపై శాసనసభ్యులు ఎక్కువగా పార్టీలు మారారు. అట్లా పార్టీలు మారినవారికి పదవులు కూడా లభించాయి.

శాసన సభ్యుల పార్టీల మార్పిడిని తగ్గించాలంటే చట్టం చేయాలని అనేకమంది ప్రముఖులు అభిప్రాయపడుతున్నారు. దీని నివారణకు పార్లమెంటులో ఒక ప్రయత్నం జరిగింది. ఈ కీలకమైన సమస్యపై ఒక ప్రయత్నం జరగవలసి ఉన్నదనే అభిప్రాయం కూడా (యు. ఎన్. ఐ.)

ఆంధ్రలో "భీమసేన" షెడ్యూల్డ్ తరగతుల వారిచే ఏర్పాటు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, డిసెంబరు 10: బొంబాయిలో 'భీమసేన' అవతరించినట్లుగా, హైదరాబాదులో 'భీమసేన' అవతరించింది. భీమసేన కేంద్ర కార్యాలయాన్ని కైరతాబాద్‌లో ఏర్పాటు చేశారు.

దళిత జాతుల ఉద్యమం వ్యవస్థాపకుడు స్వర్గీయ డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ పేరు మీద సేకరు భీమసేన అని పేరుపెట్టారు. ఇటీవల వధి శాఖ కోత పథకం క్రింద రిటైంచ్ అయిన షెడ్యూల్డ్ తరగతుల ఉద్యోగులను తిరిగి వెంటనే ఉద్యోగాలలో చేర్చుకోవాలని యీ ఆందోళన చేయడం యీ సేన తొలి చర్యగా తెలుస్తోంది.

ఇటీవల జరిగిన ఒక భీమసేన సమావేశానికి శ్రీ బోయి భీమన్న అధ్యక్షత వహించారు. శ్రీ భీమన్న ప్రభుత్వోద్యోగిగా రిటైరయ్యారు.

కేప్‌టౌన్ రోగి పరిస్థితి మెరుగు

కేప్‌టౌన్, డిసెంబర్ 11: వరం రోజుల క్రిందట లూయీ వాష్కాన్‌స్కీ అనే 53 సంవత్సరాల వ్యక్తికి మరొక వ్యక్తి గుండెను అమర్చిన హృదయ శస్త్రచికిత్స బృందం నాయకుడైన ప్రొఫెసర్ క్రిస్టియన్ బెర్నార్డ్ నిన్న యిక్కడ విలేకరులతో మాట్లాడుతూ, ఆయన బతికి బయటపడగలరని తమ విశ్వాసమని చెప్పారు.

ఇప్పుడు ప్రధాన సమస్య లూయీ వాష్కాన్‌స్కీకి రోగ క్రిములు సోకకుండా చూడడమేనని ఆయన అన్నారు.

వాష్కాన్‌స్కీ శరీరం కొత్త గుండెను నిరాకరించవచ్చునని, అది చాలా ప్రమాదకరమని అందరూఅంగీకరించిన విషయం. అయితే ఆలాంటి తిరస్కరణ సూచనలదగ్గ చిహ్నాలను మొన్న జరిగిన తీవ్రతర చికిత్సతో తొలగించడం జరిగింది.

అయితే ఈ తిరస్కరణకు వ్యతిరేకంగా జరిగిన చికిత్సవల్ల అంటురోగాలకు సహజంగా వాష్కాన్‌స్కీ శరీరంలో గల ప్రతిఘటన శక్తి తగ్గిపోయింది. అందువల్ల ఆయనకు అంటురోగాలకు దూరంగా వుండడానికి జాగ్రత్త తీసుకోవలసివస్తున్నది.

అందువల్ల ఆపరేషన్ తర్వాత మొదటి సారిగా వాష్కాన్‌స్కీని చూడదలచిన ఆయన 15 సంవత్సరాల కుమారుడు పైకేలీ తన తాత వాయిదా వేసుకోవాల్సి వచ్చింది.

అతనికి అతని తల్లికి కొద్దిగా లోపల పట్టివలనవల్ల వారు వాష్కాన్‌స్కీని చూసే వీలు లేకపోయింది. (యు. ఎన్. ఐ.)

లేఖలు

మూడేళ్ళ డిగ్రీకోర్సు కొత్త రెగ్యులేషను

ఆర్యా,

ఆంధ్ర యూనివర్శిటీ వారు ఇటీవల మూడు సం.రములడిగ్రీ కోర్సుకి హైడిపైడి రెగ్యులేషన్స్ ప్రకటించి యున్నారు. ఇప్పటి వరకు అమలులో ఉన్న రిపైజ్డ్ రెగ్యులేషన్స్‌లో ప్రైవేటు అభ్యర్థులను అనుమతిస్తూ నిర్వాహకులలో పని చేయుచున్న వారును, స్త్రీ అభ్యర్థులును పి. యు. సి. పరీక్ష పాస్ అయిన తరువాత బి. ఎ. మొదటి సం.రపు అంతిమ పరీక్షకు హాజరవుటకు ఒక సం.రపు కాలమ్ పేచియుండిన చాలియు, మిగత అభ్యర్థులు కనీసము రెండు సం.రములు పేచియుండ వలెనియు నిబంధనలు సూచించుచున్నవి. అట్టి విశిష్ట ప్రైవేటు అభ్యర్థులకు చాల ప్రతిబంధకముగా ఉంటూ, వారిని నిరాశ నిస్పృహలకు లోను చేయుచున్నవి. ఆర్థిక తదితర కారణములచేత ఉన్నత విద్య అభ్యసించలేక ఉదరపోషణార్థమై ఉద్యోగములు చేసికొను వున్నవారికి,రాత్రికాలేజీలు ఏర్పరుచుట ద్వారా అట్టి అవకాశమును కలుగచేసినందులకు యూనివర్శిటీ వారిని అభినందించవలసినదే కాని అట్టి అవకాశము పట్టణ ప్రాంతములో ఉన్నవారికి మాత్రమే అందుబాటులో యున్నది. అధికార వికేంద్రీకరణ జరిగిన తరువాత హెచ్చుమంది ఉద్యోగులు పల్లె ప్రాంతములలో పనిచేయుటకు నియమింపబడియున్నారు. అట్టివారికి ఉన్నత విద్య అభ్యసించు అవకాశములు మరింతగా కలుగచేయుట ఎంతైన అవసరము.

ఇటీవల ప్రకటింపబడిన హైడిపైడి రెగ్యులేషన్స్‌లో మూడు సం. రముల డిగ్రీ కోర్సులో మొదటి సం. రము పరీక్ష ఉండదనియు, రెండవ సం..రాంతమున మాత్రమే పరీక్ష ఉండునని యు తెలియుచున్నది. కనుక యూనివర్శిటీవారు హైడిపైడి రెగ్యులేషనులో నైనా స్త్రీలు, విద్యాశాఖలో పని చేయుచున్న వారికిని, ఇతరులకును మధ్య ఉన్న పై తెలిపిన కాలవిశిష్టనియమతొలగించి ఇతర అభ్యర్థులు కూడా పి. యు. సి. ప్యాసైన రెండవ సం. రాంతమున బి. ఎ. రెండవ సం.రపు పరీక్షలకు హాజరయ్య అవకాశమును కలుగ జేసెదరనియు,తద్వారా రాత్రి కాలేజీలో చదువుకొను అవకాశము లేని పల్లెప్రాంతములో నివసించు వారికి ఉన్నత విద్య అభ్యసించే మరింత సదవకాశము కలుగజేసెదరనియు ఆశించుచున్నాను.

(నే. కొండవల్లి) వి. సి. టి. ఎడ్వర్డు

శ్రీకాకుళం జిల్లాలో జీతాలురాని ఉపాధ్యాయులు

ఆర్యా,

శ్రీకాకుళం జిల్లాలో ఉపాధ్యాయుల జీతాలు జూలై నెలనుండి యింతవరకు రాలేదు. బడంగి సమితిలో జూలై నెలనుండి పెక్కురి సాలారులు, పరవస్సపేట సమితులు ఆగస్టు నెలనుండి వీరఘట్టం సమితికి సెప్టెంబరు నెలనుండి జీతాలు లేక వస్తులతో అనేక బాధలకు గురియగుచున్నారు. వన్ని విజ్ఞప్తులు చేసినా, టెలిగ్రాములు చేసినా యింతవరకు దర్యాప్తు లేదు. ఇక ఉపాధ్యాయులు ఆందోళన కార్యక్రమాలు చేపట్టటంతప్ప గత్యంతరం లేదని నిర్ణయించుకున్న దశ వచ్చింది. కాబట్టి అట్టి పరిస్థితులకు దిగకముందే వెంటనే 5 సమితులలోని దాదాపు 15 వందల మంది ప్రాథమికోపాధ్యాయుల జీతాలు యిస్తూ అన్ని సమితులు ప్రతినెలా పకాలంలో జీతాలు యిప్పించాలని కోరుచున్నాను.

(శ్రీకాకుళం) మార్పు బాలకృష్ణమ్మ.
(కార్యదర్శి, జి. ప్రా. ఉ. సంఘం.)

హిందీ అధ్యాపకులకు జీతాలు లేని వైనం

ఆర్యా,

ప్రభుత్వ అప్పర్ ప్రైమరీ పాఠశాలలో రెండవగ్రేడు హిందీ పోస్టులలో పనిచేయుచున్న హిందీ అధ్యాపకులకు నాలుగు మాసముల నుండి జీతాలు అభించడం లేదు.దీనివలన చాలీ చాలని జీతాలతో సతమతమవుచున్న అధ్యాపకులు ఎంతెంత ఆర్థిక దుస్థితికి లోనగుచున్నారు. ప్రభుత్వం వెంటనే విధులను విడుదల చేసి జీతాలు ఇప్పించే ఏర్పాటు చ

★ మార్కెట్ ధరలు ★

విజయవాడ ఆస్టెంట్ మార్కెటింగ్ డైరెక్టరు నేడు అందచేసిన తి 11—12—67 నాడు ఉత్పత్తిదారుల నుండి కొనుగోలు చేసిన వ్యవసాయ సంబంధ వోకు ధరలు క్వింటాలు అనగా 100 కిలోగ్రాములు లేదా 220పౌండ్ల కొనుగోలు సంచి, బస్తాలు, పన్నులు మినహా (ధరలు రూపాయలు, పైసలలో).

1. ధాన్యం:— సంబర్లు బి. ఇ. బి—24 కిసిడి ఎన్.కె.కె మొత్తం సన్నాలు
55.00 55.00 55.00 55.00 55.00
మొలగొలుకులు: — అక్కుళ్లు సన్నాలు
46.00

2. బియ్యం:—సంబర్లు బి. ఇ. బి—24 కిసిడి ఎన్.కె.కె. మొత్తం సన్నాలు
86.42 86.42 86.42 86.42 86.42
మొల గొలుకులు అక్కుళ్లు సన్నాలు
72.69

3. నూకలు:— 1వ రకం 2వ రకం 3వ రకం.
విజయనగరం 88.41 80.38 72.34
ఆముదాలవలస 81.66 72.66 69.66
కలకత్తాలో అస్సాం బాటం 100.47

4. వేరుశనగ:—కాయలు. పప్పు: నూనె
విజయవాడ 97.52 150.00 307.80
నందిగామ 110.00 156.00 302.50
ఆదోని — — —
కడప 100.00 145.83 —
చిత్తూరు 97.50 145.00 315.00
అనంతపురం 115.00 154.10 315.00
విజయనగరం 106.00 157.33 313.33
ఆముదాలవలస 112.00 160.00 326.66
మచిలీపట్నం 100.00 160.00 312.50
గుంటూరు — —

5. అరటిపండ్లు: కందులు: మినుములు: పెసలు: శనగలు
విజయవాడ 150.00 140.00 120.00 200.00
గుంటూరు 150.00 150.00 130.00 200.00
రాజమండ్రి 140.00 150.00 135.00 —
విజయనగరం — 140.00 140.00 —
పార్వతీపురం 138.00 145.00 150.00 —
ఒంగోలు — 149.00 140.00 —

6. జీడిపప్పు: అమెరికన్ ఇండియన్ ముక్కలు బద్దలు
మోరి 911.11 — 568.18 772.72
పటాపాలెం 954.54 854.54 563.63 745.45

7. బెల్లం: 1వ రకం 2వ రకం 3వ రకం
అనకాపల్లి — — —
హిందుపురం 200.00 180.00 150.00
చిత్తూరు 160.00 150.00 132.50
తాడేపల్లిగూడెం 186.00 170.00 130.00
తురు — — —

8. నువ్వులు— కొమ్ములు దుంపలు:
గుర్గిరాల 207.25 216.75
కడప 218.00 —

9. పచ్చిమిర్చి: లావురకం సన్నరకం
విజయవాడ 42.50 47.50
రాజమండ్రి 30.00 —
పిఠాపురం — 50.00

10. నువ్వులు ఎర్రని నల్లని
తురు — —

11. చింతపండు:—హిందూపురం చిత్తూరు తురకి
1వ రకం 2వ రకం
385.00 325.00 325.00 —

12. పొగాకు: (ఉత్తరాది)
13. మిరపకాయలు: (1000కి) పెద్దవి చిన్నవి
విజయవాడ 40.00 30.00
తూరి — —
పిఠాపురం 30.00 —
నెల్లూరు — —

14. ఉల్లిపాయలు:— బళ్లారి నాటు తిరుపూరు
తాడేపల్లిగూడెం — — —
హిందుపురం 38.00 30.00 —
కడప 32.77 — —

15. తొగ్గులు:—తెల్లని పచ్చని
అనంతపురం 58.50 51.50

16. నెయ్యి:— గుంటూరు 950.00 ఒంగోలు 940.00 —

17. మిర్చి:— జి. 2 1వ రకం జి. 2 2వ రకం తాపురకం పచ్చని 1వరకం 2వరకం
గుంటూరు — — — —
కడప — — — — —
తురు — — — — —

18. కొబ్బరికాయలు: (1000కి) కొత్తవి పాతవి
విజయవాడ 380.00 520.00
రాజమండ్రి 400.00 525.00
పాలకొల్లు 330.00 45 .00

19. పత్తి:—ముంగారి పొలం లక్ష్మి కొకినాడపి ఏ. 216 ఎన్.
ఆదోని (దూది)
ఆదోని (పత్తి)
పిమ్మరు (పత్తి)
గుంటూరు (పత్తి)

మద్రాసు మార్కెట్ వెండి ధరలు

మద్రాసు, డిశంబరు 11:
వెండి కిలోగ్రాం రు. 525—00
వెండి పిల్లరధరు 10 గ్రాములు రు. 5—30
వెండి లోకల్ సిల్వర్ కిలోగ్రాం రు. 500.00

బంగారం (14 కారెట్లు)
1 గ్రాము రు. 10.00

నగలబంగారం (22కారెట్లు)
1 గ్రాము రు. 16.00

బంగారం (24 కారెట్లు)
10 గ్రాములు రు. 164.00

వేరుశనగనూనె
మద్రాసు డ్రంగిపేట్ పిల్లరగా 100కిలో గ్రాములు రు. 310.00

వేరుశనగ కాయలు
30 కిలోగ్రాములు రు. 123—00

ఆముదం
100 కిలోగ్రాములు
గిరువత్తూరు రు. 325.00

కొబ్బరినూనె
కొబ్బరినూనె 1. 110.50
2. 109.50
3 109.50

వేరుశనగ పిండి
72 కిలోల బస్తా [illegible]

ఆంధ్రప్రదేశ్ పట్ల కేంద్రం శీతకన్ను

శ్రీ తిమ్మారెడివిమర్శ: రేణిగుంట-తిరుపతి బ్రాడ్‌గేజి నిర్మాణానికి పారంభం

తిరుపతి, డిసెంబరు 9 : రేణిగుంట—తిరుపతి మధ్య నూతన బ్రాడుగేజి రైలు మార్గం నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయమంత్రి శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నిన్న యిక్కడ ప్రారంభం చేశారు.

తిరుపతి స్టేషన్ వద్ద ఒక ప్రత్యేకోత్సవంలో శ్రీ తిమ్మారెడ్డి ఒక పార మట్టి త్రవ్వి లాంఛనంగా పనిని ప్రారంభించారు.

ఆ సందర్భంలో ప్రసంగిస్తూ శ్రీ తిమ్మారెడ్డి రాష్ట్ర రాజధాని కంటే తిరుపతి ఎక్కువ ప్రధాన మయిన కేంద్రం అన్నారు. తిరుపతిని సందర్శించే లక్షలాది యాత్రికుల సౌకర్యార్థం రైల్వేలు యీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన చెప్పారు. ఈ నూతన రైలు మార్గం నిర్మాణం 6 నెలలలో పూర్తి కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ తిమ్మారెడ్డి వెలిబుచ్చారు.

సభకు రాష్ట్ర దేవాదాయ శాఖమంత్రి శ్రీ రామలింగరాజు అధ్యక్షత వహించారు.

శ్రీ తిమ్మారెడ్డి యింకా యిలా అన్నారు: "కొన్ని రాష్ట్రాల పట్ల కేంద్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తోంది. కొన్ని రాష్ట్రాలకు ఎటువంటి ప్రయత్నము లేకుండనే లాభాలు జరుగుతున్నాయి. కొన్ని రాష్ట్రాలకు ఎంత ప్రయత్నించినా పనులు జరుగడం లేదు. పరికి సరియైన గ్రాంట్ల పద్ధతి కొన్ని రాష్ట్రాలకు లాభంగాను, కొన్ని రాష్ట్రాలకు అత్యంతరమ నష్టంగాను పరిణమిస్తున్నది. ఆంధ్రప్రదేశ్‌కు కేంద్ర ప్రభుత్వం నుండి ఏ విధమైన సహాయమున్నూ లభించడంలేదు.

కేంద్ర ప్రభుత్వం గనుక సరిగ్గా సహాయం చేస్తే యితర రాష్ట్రాలకంటే ఆంధ్రప్రదేశ్ ఎక్కువ ప్రతిభలాన్ని చూపించ గలుగుతుంది. తమకు కేంద్రం ఏమీ చేయడం లేదని ఆంధ్ర ప్రజలు భావిస్తున్నారు. కేంద్రం రాష్ట్రాలకు చేస్తున్న సహాయంలో ఆంధ్రప్రదేశ్‌కు న్యాయమైన వాటా లభించడం లేదనుకుంటున్నారు. నేను కూడా ప్రజల భావంతో ఏకీభవిస్తున్నాను.

యు. పి. బిహార్‌లో క్షామం వచ్చినప్పుడు కేంద్రంలోని వారు నానా ఆందోళన చెందారు. ఆ క్షామానికి విస్తృత ప్రచారం లభించింది. ఇందుకు ఆ రాష్ట్రాలు ఢిల్లీకి సన్నిహితంగా ఉండటం కావచ్చు.

కాని రాయలసీమలో అంతకంటే ఎక్కువ క్షామం ఏర్పడుతూ ఉన్నప్పుడు, ఆ క్షామాలు నిత్యక్షామాలు అయినప్పుడు యీ విషయం ఢిల్లీ కంటబ్రాలో పడటంలేదు.

దేవాదాయ మంత్రి శ్రీ రామలింగరాజు మాట్లాడుతూ, యీ నిర్మించ బోతున్న బ్రాడుగేజివల్ల భారత దేశంలోతిరుపతియొక్క ప్రాముఖ్యం పెరుగుతుందనీ, తిరుపతికి వచ్చే లక్షలాది యాత్రికులకు సౌకర్యాలు అధికం కాగలవని. యీ విధంగా తిరుపతి అఖిల భారత యాత్రా కేంద్రం, సంస్కృతి కేంద్రం, విద్యా కేంద్రం కాగలదని తాము ఆశిస్తున్నామన్నారు. ఈ నిర్మాణానికి దేవస్థానంవారు రు. 15 లక్షలు యివ్వటాన్ని ఆయన సమర్థించారు.

బీహారు మాజీ గవర్నరు శ్రీ అనంతశయనం అయ్యంగార్ మాట్లాడుతూ తిరుపతి—తిరుచూరు మధ్య కోవర్ బ్రిడి నిర్మిరావాలన్నారు. ఆంధ్రప్రదేశ్‌పట్ల కేంద్రంయొక్క అపదాసీన్యాన్ని గురించి మాట్లాడుతూ యిందుకు తప్పు కేంద్రానిది మాత్రమే కాదని మనలో కూడా ఉందని అన్నారు. ఆంధ్రప్రదేశ్ యిటు దక్షిణ రాష్ట్రంగను, అటు ఉత్తర రాష్ట్రంగా ఉండి లాభం పొందడానికి ఎక్కువ పాచికాళాలున్నాయనిఆయన అన్నారు.

రైల్వేలకు ప్రత్యేక ఆర్థిక సంబంధారు అయిన శ్రీ రామారావు కూడా ఈ సందర్భంలో మాట్లాడారు. తిరుపతికి ఏటా 45 లక్షల యాత్రికులు వస్తూ ఉంటారు. ఇప్పుడు బ్రడుగేజి పూర్తి అయితే ఆయా జంక్షన్‌లలో మారవలసిన అవసరము లేక వారికి చాలా కష్టాలు తగ్గిపోతాయి అన్నారు. ఈ బ్రడుగేజి నిర్మాణం జాతీయ సమైక్యతకు తోడ్పడ గలదని కూడా ఆయన అన్నారు.

దక్షిణ రైల్వే డిప్యూటి చీఫ్ ఇంజనీరు శ్రీ నీలకంఠం శర్మ వందన సమర్పణ చేశారు.

(స్వ. వి)

తెనాలి పాఠశాలల విద్యార్థుల సమ్మె

తెనాలి, డిసెంబర్ 8—ఎస్. ఎస్. ఎల్. సి. ఎల్లికు పరీక్షల్లో రోజుకు ఒక పరీక్ష మాత్రమే నిర్వహించమనీ, జనరల్ సైన్సు ప్రశ్నాపత్రంతో ప్రశ్నలను ఎన్నుకొని సమాధానం వ్రాసే స్వేచ్ఛ వుండేట్టు ప్రశ్నలను ఇవ్వాలనీ, కోరుతూ కొత్తపేట కోగంటి తిమయ్య హైస్కూలు, మారీసుపేట మ్యూనిసిపలీ హైస్కూలు, తాలూకా హైస్కూలు మారీసుపేట బ్రాంచి, ఈ అన్ని స్కూళ్లకు ఇవ్వాలని కోరుతూ, నేడు సమ్మె జరిపారు. మ్యూనిసిపలు గరల్సు హైస్కూలు విద్యార్థినులు మధ్యాహ్నం తరగతులకు హాజరు కాలేదు.

తర్వాత విద్యార్థులు పట్టణ ముఖ్యవీధుల్లో ఊరేగింపు జరిపి తమ కోర్కెలను వివరిస్తూ, ఆర్. డి. ఒకరు, ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

స్కూలు పాలకవర్గాలవారు సెలవు ప్రకటించారు.

—:o:—

అంధనటి పితామహ చితపటావిష్కరణ

గుంటూరు, డిసెంబర్ 5: ఆంధ్ర నటి పితామహ స్వర్గీయ హరిప్రసాదరావు తైలవర్ణ చిత్రపటాన్ని మొన్న సాయంత్రం ఇక్కడ ఆంధ్ర విజ్ఞాన లలితకళా పరిషత్తు కార్యాలయంలో శ్రీ విష్ణుభొట్ల సూర్యనారాయణ ఆవిష్కరించారు. ఈ సందర్భంలో జరిగిన సభకు శ్రీ పాలపర్తి రామమూర్తి అధ్యక్షత వహించారు. సుప్రసిద్ధ కవయిత్రి బహు నాటక కర్త శ్రీ గుండిమెడ వెంకట సుబ్బారావు ఈ చిత్రపటాన్ని రచించారు.

పరిషత్తు అధ్యక్షులు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ అతిథులకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ మందపాటి రామలింగేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు. చిత్రకారునికి నూతన వస్త్రములిచ్చి సత్కరించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ కర్ల పూడి రామారావు వందన సమర్పణ చేశారు.

—:o:—

పర్చూరు నియోజకవర్గంలో దుర్భిక్ష పరిస్థితులు

ఇంకొల్లు, డిసెంబరు 6: ప్రతి సంవత్సరం సెప్టెంబరు అక్టోబరు నెలల్లో సేద్యానికి అనుకూలంగా వర్షాలు కురిసేవనీ యీ సంవత్సరం నవంబరు చివరలో కూడా మబ్బు అనే మాట లేక ఒక చినుకు కూడా పడలేదనీ పరిగ, వేరుశనగ, జొన్న పంటలకు అవకాశమే లేకుండా పోయిందనీ నవంబరు 26వ తేదీన తేనపర్చూరు నియోజక వర్గం ప్రాంతంలో దుర్భిక్ష పరిస్థితులను సమీక్షిస్తూ ఆ నియోజకవర్గ స్వతంత్ర పార్టి సమావేశం రైతులవద్దనుంచి శిస్తులు బుణాల వసూళ్ళు నిలిపివేయవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ తీర్మానించింది.

ఇక్కడ జరిగిన పై సమావేశానికి శ్రీ నల్లమోతు వెంకటసుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ గొట్టిపాటి రమణయ్య శ్రీ తోట కూర శ్రీరామమూర్తి శ్రీ గోరంట్ల వీరయ్య చౌదరి వివిధ గ్రామాలనుంచి పలువురు కార్యకర్తలు హాజరైరి.

పొగాకు ఉత్పత్తిదారులు నిల్వ పొగాకు సెంట్రలు ఎక్సైజు వారికి బాండు చేయవలసిన దృష్ట్యా, ఆ సమయంవచ్చేలోగానే నాటు పొగాకు జీవనోపాధికై అమ్ముకోవలసి వచ్చిందనీ మిర్చి రేటు కూడా సక్రమంగా లేకపోతులు తీవ్రంగా నష్ట పోయారనీ మిర్చి పొగాకులకు ప్రభుత్వం సకాలంలో విదేశీమార్కెటింగు సౌకర్యాలు చేయలేక పోయిందనీ సమావేశంలో పేర్కొన్నారు.

చేనులో మంచినీటి పరిస్థితి విషమించగలదనే భయం కూడా వ్యక్తం చేయబడింది. కరువుపనులు ప్రారంభించి వ్యవసాయ కూలీలకు జీవనోపాధి కల్గించాలనీ, పశువుల మేతకు సబ్సిడీ యివ్వాలని మంచినీటి సరఫరా ఏర్పాటు చేయాలనీ, రిండి గింజలను అప్పుగా యివ్వాలనీ చౌక దుకాణాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వంను కోరుతూ తీర్మానాలు చేయబడినవి. అనంతరం జిల్లా కలెక్టరుకు ఒక విజ్ఞప్తి కూడా సమర్పించారు.

వాణిజ్య రంగంలో ప్రభుత్వ ప్రవేశం అరికట్టడానికి కృషి

వర్తకసదస్సులో వాణిజ్య ప్రముఖుల ఉద్బోధ: ప్రభుత్వవిధానంపై నిశితవిమర్శ

బొంబాయి, డిసెంబరు 10 : వాణిజ్య రంగంలో ప్రభుత్వ జోక్యాన్ని వాణిజ్య రంగంపై వినవస్తున్న అక్రమమైన విమర్శను ప్రతిఘటించటానికి చర్యలు గైకొనాలనీ భారత వర్తక మండలి పరిశ్రమల సంస్థ ఉద్బోధించింది. 2000 మంది వాణిజ్య వేత్తలు పాల్గొన్న యీ సదస్సులో నేడు పరిశ్రమలు, వాణిజ్య రంగాలకు చెందిన సమారు పాతిక మంది ప్రముఖులు, ప్రసంగించారు. క్రమ శిక్షణ, స్వయంగా కొన్ని క్రమ బద్ధమైన పద్ధతులను ప్రవేశ పెట్టడం ద్వారా వాణిజ్య రంగానికి గౌరవం పెరిగేటట్లు చూడాలని కూడా ఆ సదస్సులో పేర్కొన్నారు.

సదస్సులో ప్రసంగించిన వారిలో భారత వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎన్. బిర్లా మొదలైన వారు కలరు. సదస్సుకు శ్రీ నానా లాతా ప్రారంభోపన్యాసం చేశారు. భారత వర్తక మండలి అధ్యక్షుడు శ్రీ ఆర్. సి. కూపర్ అధ్యక్షత వహించారు.

మండలి తరూరు చేసిన ఒక పత్రం ఆధారంగా చేసి చర్చ జరిగింది. కేవలం పారిశ్రామిక, వ్యవసాయిక రంగాలలోఉత్పత్తి అధికం చేసినంత మాత్రాన లక్ష్యం పూర్తి సాధించ బడదనీ, వాణిజ్య రంగం పటిష్ఠంగా ఉంచేటే గాని యింది సాధ్యం కాదనీ ఆ పత్రంలో పేర్కొన్నారు.

వాణిజ్య రంగంలో ముఖ్యంగా పంపిణీ రంగంలో ప్రభుత్వం జోక్యం [illegible] వస్తున్న అన్యాయాన్ని గురించి తెలియ చెప్పేందుకు ధైర్యంతో వ్యవహరించాలని స్వతంత్ర పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. దండేకర్, శ్రీ తాతా, ఉద్బోధించారు. ధైర్యం లేని రాజకీయాలు పాల్గొనండి అని శ్రీ దండేకర్ సదస్సులో ఉద్బోధించారు.

వాణిజ్య రంగం సర్వీలంతోను, ప్రతిభావంతంగాను ప్రవర్తిస్తే గౌరవం పెరుగుతుందని శ్రీ తాతా తమ ప్రసంగంలో అన్నారు.

వర్తక మండలి ఆధ్వర్యంలో సత్ప్రవర్తక వాణిజ్య విభాగం బొంబాయిలోఏర్పాటు చేయటాన్ని అనేక మంది వక్తలు పొగడ్తూ యీ విభాగాలను దేశంలోని యితర ప్రాంతాలలో కూడా ఏర్పాటు చెయాలని కోరారు.

సహకార రంగంలో దశాబ్దాల అనుభవం గల శ్రీ సర్దేసాయి ప్రసంగిస్తూ ప్రభుత్వం ఏర్పాటు చేసే సహకార సంస్థలలో తమకు నమ్మకం లేదనీ, రాజకీయ కార్యకర్తలు నిర్వహించే యీ సంస్థలు సరిగా పనిచేయనిఆయన అన్నారు.

అధికారుల చేతుల్లో చిక్కిన వర్తకులు అక్రమంగా బాధలు పడుతున్నట్లు పార్లమెంటు సభ్యుడు శ్రీ బాబూభాయ్‌చినాయ్ విమర్శించారు. చిన్నతరహా వర్తకులు బుణ సౌకర్యాలు బ్యాంకులు సైతం నిర్లక్ష్యం చేస్తున్నవని ఆయన విమర్శించారు.

సదస్సులో ప్రసంగించిన వారిలో శ్రీ జి. డి. సోమనీ, శ్రీ పల్కివాలా, శ్రీ రాంకృష్ణబజాజ్ యితర వాణిజ్యమండలి ప్రతినిధులు పాల్గొన్నారు.

చెరకు టన్నుకు రు. 125 ఇవ్వాలి

చల్లపల్లి చక్కెర ఫ్యాక్టరీ ప్రాంత రైతుల విజ్ఞప్తి

చల్లపల్లి, డిసెంబరు 5: చల్లపల్లి షుగర్స్ ఏరియా చెరకు ఉత్పత్తిదారుల ద్వితీయ మహాసభ యిటీవల చల్లపల్లిలో సంపూర్ణ స్థాయిలో జరిగింది. శ్రీ తుమ్మల వెంకటరత్నం అధ్యక్షతన జరిగింది.

38 గ్రామాల నుండి 450 మంది ఉత్పత్తిదారులు ప్రతినిధులు సభకు హాజరైనారు.

కాసన సభ్యులు శ్రీ కనుమూరి సోమేశ్వరరావు, అవనిగడ్డ పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ, జిల్లా రైతు నాయకులు శ్రీ చంద్ర రామలింగయ్య తాలూకా కమ్యూనిస్టు నాయకులు శ్రీ మాలెంపాటి బాలభాస్కరరావు, చల్లపల్లి చెరుకు ఉత్పత్తిదారుల సంఘ కార్యదర్శి శ్రీ కంటంనేని అచ్యుతరామయ్య పాల్గొన్నారు.

శ్రీ సోమేశ్వరరావు మాట్లాడుతూ బహిరంగ మార్కెటులో పంచదార ధర పెరిగిన దృష్ట్యా ఉత్పత్తిదారులటన్నుకి రు. 125లు ధర కోరటం న్యాయమన్నారు.

శ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ చిల్లువారు రైతుల న్యాయమైన కోర్కెను ఆమోదించుట అవసరమని, రైతులు, మిల్లువారి మధ్య సహకారం లేనిదే ఉత్పత్తి సాధించబడదని టన్నుకు రు. 125లు న్యాయమన్నారు.

శ్రీ చంద్ర రామలింగయ్య రైతులకు చట్టరీత్యా ఉన్న రక్షణను తొలగించుతూ పెనాల్టీని రు 3—75 నుండి రు. 50 లక్కు పెంచ బూనడం ఫ్యాక్టరీ యజమానులకు ప్రోత్సాహం యివ్వ మేనని యీ పెనాల్టీని రద్దు చేయాలని, టన్ను 1కి రు 125 లు యిచ్చే వరకు చెరుకు సరఫరా తాత్కాలికంగా నిలిపివేయాలనీ అన్నారు.

అనంతరం టన్ను 1 కి రు. 125 సాధించుకొనుటకు ఫ్యాక్టరీ వారివద్దకు, ప్రభుత్వం వద్దకు రాయబారాలను నడుపుటకు ప్రతినిధివర్గాలను ఎన్నుకొంటూనూ, టన్ను 1కి రు 3—75 నుండి రు. 50లు పెనాల్టీ విధించ తలపెట్టిన ప్రభుత్వ ఉత్తర్వును ఉపసంహరించమని ప్రభుత్వాన్ని కోరుతూనూ, చల్లపల్లి షుగర్స్ ఫ్యాక్టరీ రైతులకు చెల్లించవలసిన బకాయిలు వెంటనే చెల్లించాలనీ, చక్కెర అభివృద్ధి నిధులకి చెల్లించవలసిన 60 పైసలూ. బకాయీ వెంటనే చెల్లించాలని తీర్మానాలు ఆమోదించారు.

సంఘ కార్యదర్శి శ్రీ అచ్యుతరామయ్య వందన సమర్పణ చేశారు.

గ్రామాలకు విద్యుత్ సరఫరా: బోర్డుచేయండుపథకాలసూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి) హైదరాబాద్ డిసెంబరు 10

తమ తమ గ్రామాలకువిద్యుద్ధక్తి కావాలనుకునేవారు ఆ పథకాలకయ్యే ఖర్చులను స్వచ్ఛంద బుణాలుగా ఇస్తే, ఆ పథకాలకు ప్రాధాన్యం ఇచ్చి అమలుచేయగలమని రాష్ట్ర విద్యుద్ధక్తిబోర్డు తెలియజేసింది.

తెలంగాణా ప్రాంతంలోని గ్రామాలకు విద్యుత్ సరఫరా పరికరాలు మంజూరు చేయడం జరిగినప్పటికి నిధుల కొరత కారణంగా వాటిని అమలు చేయలేకపోతున్నట్లు బోర్డు ప్రతినిధి ఒకరు తెలిపారు. బోర్డు ఆర్థికపరిస్థితి బాగులేని కారణంగా గ్రామాలకు విద్యుత్‌సరఫరా పరికరాలను ఆ గ్రామస్థులు స్వచ్ఛంద బుణాల రూపంలో అడ్వాన్సు యిస్తే, యీ పథకాలకు ప్రాధాన్యత ఇచ్చి అమలు చేయగలమని ఆయన చెప్పారు.

మరో పథకాన్ని కూడా బోర్డు సూచించింది. దీని ప్రకారం గ్రామస్థులు అవసరమైన వాటా ధనాన్ని చెల్లించి, భూమిలేనివారు బ్యాంకులో సభ్యులు కావాలి. అప్పుడు బ్యాంకు గ్రామీణ విద్యుత్ సరఫరా పథకానికిఅయే పూర్తి ఖర్చును బుణంగా యిస్తే యీ పథకాలను అమలు చేస్తారు.

ఈ రెండింటిలోను గ్రామస్థులు వీడ ఒక పథకాన్ని వినియోగించుకొనకపోయిన పక్షంలో పథకాలను ఈ ఏడు అమలు జరిపే అవకాశం ఉండదనీ, వచ్చే ఏడు గ్రామీణ విద్యుత్ సరఫరాకు లభించే నిధులను బట్టి యీ పథకాలను అమలు చేయడం జరుగుతుందనీ బోర్డు ప్రతినిధి చెప్పారు.

గ్రామాలకు విద్యుత్ సరఫరా చేసే పథకాలకు పెట్టే పెట్టుబడులకు తగిన రాబడి రావటం లేదని తెలుస్తోంది.

యు. పి మంత్రివర్గం

జనసంఘ్‌కూడా వైదొలగే సూచన

న్యూఢిల్లీ, డిసెంబరు 10: డెహ్రాడూన్‌లో వున్న ప్రభుత్వోద్యోగుల విడుదల జరగనప్పుడు ఉత్తరప్రదేశ్‌లో సంయుక్తవిధాయకుటమి మంత్రివర్గంనుంచి జనసంఘం వైదొలగి పోగల సూచనలు కనపడ్తున్నవి.

జనసంఘం కేంద్ర పార్లమెంటరీ బోర్డు శ్రీ దీనదయాళ్ అధ్యక్షతను సమావేశమై ఉత్తరప్రదేశ్ లోని రాజకీయ పరిస్థితులను సమీక్షించింది. తుది నిర్ణయాలు చేయడానికి తగిన అధికారాన్ని రాష్ట్ర జనసంఘ పార్టీ నాయకుడు శ్రీ పీతాంబరదాస్‌కు ఇచ్చింది.

డెహ్రాడూన్‌లో వున్న ఉద్యోగుల సమస్యపై కమ్యూనిస్టుపార్టీ ప్రతినిధులు మంత్రివర్గం నుంచి ఇదివరకే వైదొలగారు. ఈ ఉద్యోగుల విడుదలను దళితులు అన్ని పార్టీలవారు కోరుతున్నారు. జనసంఘం కూడా ఈ విషయంలో తన ప్రయత్నాలు ఫలించనప్పుడు మంత్రివర్గంనుంచి వైదొలగగలదని అభిజ్ఞవర్గాలు భావిస్తున్నవి.

మైదా రవ్వ అమ్మకం ధరలలో తేడాలు

విజయవాడ, డిసెంబరు 6: మైదా, రవ్వ మొదలగు కంట్రోలు పదార్థాలు సరఫరా చేయటంలో ప్రభుత్వం లైసెన్సు డీలర్లకు కోఆపరేటివ్ స్టోర్సుకు నిర్మలుంచే ధరల మూలంగా యీ సంస్థలపట్ల ప్రజలలో అసంతృప్తికి అసహనానికి అవకాశం ఏర్పడుతోంది.

రవ్వ, మైదాకు సివిల్ సప్లయిస్ అధికారులు ఒక వైపునే కొంత కొటా ఈస్టు కోస్టు స్టోర్ మిల్లుమీద మరి కొంత కొటా కె. సి. డి పోలమీద, యిస్తున్నారు. ఈస్టుకోస్టు స్టోర్లు మిల్సుపద్ద కొన్న మైదా కోటాకు క్వింటాలు రు. 74.34 లు కె. సి. డిపోలో కొన్న మైదా కోటాకు రు. 81.83 చెల్లించాల్సివస్తుంది. అలాగేమిల్సు పద్ద కొన్న రవ్వకు కింటాలు రు. 81 లు డిపోలో కొన్న రవ్వ క్వింటాలు 88.73 కు చెల్లించాల్సివస్తోంది.

ఈ తేడావల్ల లైసెన్సు డీలర్లు కోఆపరేటివ్ స్టోర్సు అమ్మే రేటులో కూడా తేడా వుండాల్సి వస్తోంది. ఒక రోజు ఒక వినిమయదారుడు కొనే రేటును మరో వినిమయదారుడు కొనే రేటుకు యిందు మూలముగా తేడా వస్తోంది. కిలోకు దాదాపు ఏడెనిమిది పైసలు వస్తున్న తేడావల్ల యీ సంస్థలపట్ల వినిమయదారులకు అనుమానం అసహనమ్మకం కలిగే అవకాశం ఏర్పడుతోంది.

దేశ రక్షణలో నౌకాదళం పాత్ర

శ్రీ స్వరణ్ సింగ్ వివరణ

జమ్మూనగర్, డిసెంబరు 10 : దేశరక్షణ కృషిలో నౌకాదళం పాత్రను రక్షణమంత్రి శ్రీ స్వర్ణసింగ్ చేసి పోల్చి చెబుతూ, అధునాతన శాస్త్రీయ, సాంకేతిక ప్రగతికి అనుగుణంగా నౌకా దళాన్ని రూపొందించవలసిన అవసరాలు కలవని చెప్పారు. నౌకాదళానికి చెందిన విద్యుత్ శిక్షణ సంస్థకి ఎడు. ఎస్. పల్లురా రజత త్సవాలు ఆయన ప్రారంభోత్సవం చేస్తూ, ప్రధానమైన ఆధునిక లక్ష్యం నిర్మాణంలో మనం కొంత ముందడుగు వేశామన్నారు.

భారతీయ విద్యుత్ మొదటి "లెండర్ లరగిన యుద్ధనౌక 1970 నాటికి నౌకాదళంలో చేరుతుందని ఆయన అన్నారు.

నౌకా దళం ఎదుర్కొంటున్న లక్ష్యం గురించిమైనదనీ, భారతీయ నౌకా దళాన్ని అధునాతనం చేయవలసి ఉన్నదని శ్రీ స్వరణ్ సింగ్ పేర్కొన్నారు. సైనిక పరికరాలు దేశంలోనే తయారు చేసుకొనవిధే భారత రక్షణ సన్నద్ధతకు అర్థం ఉండదన్నారు.

నౌకా దళం సాధించిన ప్రగతి మనలను ఆకట్టుకొనేటట్టు ఉన్నదని, అయితే మనం ఉదాసీన వైఖరి అవలంబించరాదని, ఇంకా మనం ప్రగతి సాధించవలసి ఉన్నదని ఆయన చెప్పారు.

చీఫ్‌పై మధ్యవర్తి తీర్పుకు సమ్మతి

శ్రీ స్వర్ణసింగ్ పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ కచ్ బాడవ సమస్యను మధ్యవర్తి తీర్పుకు పంపడానికి భారత్, పాకిస్తాన్‌లు అంగీకరించినవని తెలిపారు. అంతర్జాతీయ ట్రిబ్యునల్ నుండు ఈ సమస్యపై భారత్ వాదాన్ని గట్టిగా సూచించడం జరగలేదన్న వార్తలను ఆయన ఖండించారు.

ప్రకటన

ఆంధ్ర పచిత్ర వారపత్రిక

పోస్టులు చందా రేట్లు పెరుగుదల

పోస్టేజి రేట్లు పెరిగిన కారణంగా ఆంధ్రపచిత్రవారపత్రిక చందా రేట్లు 1-1-1968 నుండి ఈ క్రింది విధముగా నుండును.

		రూ—పై
సంవత్సర చందా	...	26—00
అర్ధ సంవత్సర చందా	...	13—00
మూడు మాసముల చందా	...	6—50

గమనిక: ప్రస్తుత చందాదారుల పైకము పై రేట్ల కనుగుణంగా సవరించబడు

మేనేజరు,
ఆంధ్రపత్రిక

ఫోస్‌ఫోమిన్, శక్తిని పెంపొందించును, ఆకలిని అధికముచేయును, సహనశక్తిని హెచ్చించును, శరీరము యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువచేయును



అవును—
కుటుంబము అంతటికి ఫోస్‌ఫోమిన్ వల్ల ఆరోగ్యము కలుగును.

ఫోస్‌ఫోమిన్...బి కాంప్లెక్స్ విటమిన్లు మల్టివిటమిన్ గ్లిసరోఫోస్ ఫేటుగం ఆకలివర్ధని వంట రుచిగం టానిక్

SQUIBB® TTT® ® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్, ఇన్కార్పొరేటెడ్ వారి రిజర్వ్డ్ ట్రేడ్ మార్కులకు సర్వాధికారులు. దీని వైద్యపరుల ఆదేశానుసారంగా ఉపయోగించండి. తిరస్కరించండి ప్రత్యామ్నాయ యోచన.
SARABHAI CHEMICALS

ఉచితము ఫోస్ఫోమిన్ ప్యాక్ లోపల మీ కోసము ఒక గిఫ్ట్-కూపను ఉంది ... చూడండి.

shilpi sc 49/67 Tel.

ప్రొఫెసర్ రామలింగస్వామి

విజయవాడ వైద్యులసభ-ప్రశంస

విజయవాడ, డిసెంబర్ 11: ఢిల్లీలోని అఖిలభారత వైద్య శాస్త్ర సంస్థలో పాథాలజి ప్రొఫెసరుగా వుంటున్న ప్రొఫెసరు రామలింగస్వామికి ఆంధ్ర విశ్వవిద్యాలయం డాక్టరేటు డిగ్రీ ప్రసాదించిన సందర్భంలో నిన్న సాయంత్రం యిక్కడబెజవాడ వైద్యసంఘం భారత వైద్యసంఘం వి జయవాడ శాఖ సంయుక్త ఆధ్వర్యాన వైద్యసంఘ హాలులో అభినందన సభ జరిగింది.

గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. పి. నరసింహారావు అధ్యక్షత వహించిన యీ సభకు 100 మందికి పైగా ప్రముఖ వైద్యులు విచ్చేశారు.

వేద ప్రవచనంతో ప్రారంభమయిన యీ సభలో డా. బి. వి. రంగారావు స్వాగతం పలుకుతూ ప్రొఫెసరు రామలింగస్వామి ప్రతిభను వివరించారు.

శ్రీకాకుళం జిల్ల

పశ్చిమకోస్తా అంతటా తీవ్ర భూకంపం

(1 వ పేజి తరువాయి)

ఇంటి చెప్పారు.

నిన్న సాంగ్లీలో మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ సంఘ సమావేశంలో పాల్గొన్న అనంతరం దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ గత రాత్రి కారాడ్ చేరారు. ఆయన నేటి ఉదయం కారాడ్ నుంచి ఢిల్లీ తిరిగి వెళ్లడానికి బొంబాయికి బయలుదేరవలసి ఉంది. ఆయన తమ తక్షణ కార్యక్రమాన్ని రద్దు చేసికొని, కొయినా డాంకు బయలుదేరి వెళ్లారు.

శ్రీ చవాన్‌తో ముగ్గురు మహారాష్ట్ర మంత్రులు శ్రీ పి. కె. దేశాయ్, శ్రీ ఎస్. బి. చవాన్, శ్రీ ఎస్. కె. వాన్‌కెడే కూడా వెళ్లారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్ విదర్భ ప్రాంతంలో పర్యటనకుగాను నిన్నసాయంత్రం ముంబాయి వెళ్లారు. ఆయన తమ పర్యటన మరి రద్దు చేసికొని, కాడర్ మీదుగా కొయినా సాగర్‌కు విమానంలో బయలు దేరారు.

హైదరాబాదు, బళ్ళారి మున్నగు పట్టణాలలో భూకంపం

హైదరాబాదు, బొంబాయి, పూనా, బెంగుళూరు, బళ్ళారి, సూరత్, పాణాజి, మంగుళూరు; అనంతపురం జిల్లాలోను, యీ పట్టణాల పరిసరాలలోను నేటి తెల్లవారుజామున కొద్దిసేపు భూకంపం సంభవించింది.

తీరంలోని 400 మైళ్ల పొడవు గల ప్రాంతంలో తెల్లవారుఝామున 4—30 గంటల ప్రాంతంలో భూమి కంపించింది. ఈ భూకంపంతో పాటు ఉరుముల వంటి ధ్వని కూడా వచ్చింది.

మధ్య బొంబాయిలో తెల్లవారగట్ల 4.20 గంటల ప్రాంతంలో సంభవించిన యీ భూకంపంవల్ల ఒక ఇంటి దాడా కూలిపోయి ఒక వ్యక్తి మరణించినట్లు పోలీసులు చెప్పారు. సాంగ్లీలో ఒక ఇల్లు కూలిపోయి ఒక బాలిక చనిపోయినట్లు తెలిసింది.

అనేక ఇళ్లు కూలిపోయినట్లు కొల్హాపూర్, పూనాల నుంచి వచ్చిన అధికార వార్తలను బట్టి తెలుస్తోంది. కొల్హాపూర్‌లోను, పరిసరాలలోను ఇరవై ఇళ్లు కూలిపోయాయనీ, చాలమంది గాయపడ్డారనీ రత్నగిరిలో పోలీసులు చెప్పారు.

ఈ ఉదయం 4—20 నుంచి 6—30 వరకు బొంబాయి ప్రాంతంలోని ఎలక్ట్రిక్ రైళ్లు నిలిచి పోయాయి. బొంబాయిలోని ఆకాశవాణి కేంద్రం అరగంట ఆలస్యంగా ఉదయం 6—30కు పని చేయడం ప్రారంభించింది.

ఈ భూకంపాన్ని ఢిల్లీలోని భూకంపాన్ని గుర్తించే అబ్జర్వేటరీ ఈ ఉదయం 4—21 గంటలకు రికార్డు చేసింది. పూనాకు దక్షిణంగా కొయినాకు సమీపంగా 11.5 కిలోమీటర్ల ప్రాంతంలో యీ భూకంపం సంభవించినట్లు రికార్డు చేయబడింది.

కొయినా ప్రాంతంలో—ఉత్తర రాజపూరీలో దక్షిణాన బెంగుళూరు వరకు— యీ భూకంపం ప్రభావం ఎక్కువగా కనిపించింది. ఇంత పెద్ద భూకంపంవల్ల భూమంక కేంద్రంలో అధికనష్టం కలుగలేదని నిపుణుల అంచనా.

బొంబాయిలో పరిశ్రమల మూసివేత

బొంబాయిలో జవుళి మిల్లులు సహా పరిశ్రమలన్నీ నేటి మధ్యాహ్నం వరకు మూసివేయబడి ఉన్నాయి. విద్యుత్ సరఫరా లేకపోవడమే దీనికి కారణం.

మధ్య, పశ్చిమ రైల్వేలో అనేక ప్రాంతీయ రైళ్లను రద్దు చేశారు.

బొంబాయిలో భూమి కంపించినప్పుడు ప్రజలంతా మంచి నిద్రలో ఉన్నారు. విద్యుత్ సరఫరా స్తంభించి పోవడంతో పట్టణమంతా అంధకార బంధురమైంది. అయితే కొలదీ మాత్రం పని చేశాయి.

కిటికీలు, తలుపులు గుర్రుమని కొట్టుకున్నాయి. ఉరుములు వంటి ధ్వని వినిపించింది.

ఈ భూకంపం తొమ్మిది సెకండ్ల పాటుండింది.

బొంబాయికి 100 మైళ్ల దూరంలో ఉన్న మూరలేలో భూమి అధికంగా కంపించింది.

బొంబాయి నుంచి [illegible] పట్టణానికి [illegible] మహానగరంలో 10 నిముషాలు [illegible] 10—11 గంటలకు [illegible] ముంబాయి నుంచి [illegible] మహానగరం 10—50 [illegible]

విద్యుత్ సరఫరా మళ్ళీ [illegible] బొంబాయిలో యీ భూకంపం [illegible] కనిపించింది. [illegible]

బొంబాయిలోని భవనాలు [illegible] అధికారులు [illegible]

పాణాజీలో [illegible] భూకంపం [illegible]

గృహాలు నేలమట్టం

[illegible] బొంబాయిలో [illegible]

సెక్కు పురాతన భవనాలు బీటలు వచ్చాయి. కేంద్ర బొంబాయిలోని దెలిసి రోడ్డులోను, ఉత్తర బొంబాయిలోని బంద్రావద్ద రెండు భవనాలు కూలిపోయాయి. ప్రాణ నష్టం ఏమీ జరగలేదు.

సెడ్డార్ రోడ్డు, మలబార్‌హిల్సులోవున్న బహు అంతస్థుల భవనాలు వూగిసలాడడం వల్ల వాటిలో నివసించేవారు ప్రాణాలు చేత పుచ్చుకు గడిపారు. విద్యుత్ సప్లయి నిలిపి వేయడంవల్ల ఈ భవనాలకున్న లిఫ్టులు పని చేయలేదు.

రాష్ట్రప్రభుత్వం ఒక ప్రకటన చేస్తూ పరిశ్రమలకోసం ఎయిర్‌కండిషన్ కోసం విద్యుత్తు ఉపయోగిస్తున్నవారు, వాటిని నిలిపివేయాలని కోరింది.

ఈ భూకంపంవల్ల మొదట పశ్చిమ మహారాష్ట్రలో విద్యుత్ సరఫరా దెబ్బతింది. సతారా జిల్లాలో సోఫరీ వద్ద కొయినా నదిపై గల పవర్ హౌస్ ఆగిపోయిందని విద్యుత్ సరఫరా నిలిచి పోయింది.

రైళ్ళ రాకపోకలకు అవరోధం

భూకంపం కారణంగా బొంబాయి సబర్బన్ రైళ్లు, మెయిన్ లైన్ రైళ్ల రాకపోకలు దెబ్బతిన్నాయి.

బొంబాయికి మెయిన్ లైన్ మీద ఎక్కే రైళ్లన్నీ ఆలస్యమైనాయి. గుజరాత్ మెయిల్ 2 గంటల 50 నిమిషాలు ఆలస్యం అయింది. బొంబాయి సెంట్రలు స్టేషన్‌మీద వెళ్లే రైళ్లు కూడా ఆలస్యంగా బయలుదేరాయి.

విద్యుచ్ఛక్తి దెబ్బతినడంవల్ల దేవన్‌లోటి విరార్ మధ్య రెండు సబర్బన్ రైళ్లుఆగిపోయాయి.

వోల్టేజి తక్కువగా వుండటంవల్ల చాల రైళ్లు మామూలు వేగంతో వెళ్లలేక పోయాయి. దాదాపు 30, 40 సబర్బన్ రైళ్లు రద్దయిపోయాయి.

గోవాలో 4 సార్లు భూకంపం

బొంబాయికి 300 మైళ్ల దూరంలో గల గోవాలో నేటి ఉదయం నాలుగుసార్లు భూమి కంపించింది. మొదటిది 4.21కు, రెండవది 5.22కు, మూడవది 6.30కు, నాలుగవది 7.31కు సంభవించింది.

ప్రతిసారి, రెండేసి సెకండ్లు కంపించింది.

గత 50 ఏళ్లలో గోవాలో ఇంత పెద్ద భూకంపం సంభవించలేదు. భూమి కంపించిన వెంటనే ప్రజలు ఇళ్ల నుంచి బయటికి వెళ్లిపోయారు.

బొంబాయిలోను, శివార్లలోను వచ్చిన భూకంపం 10 నుంచి 30 సెకనుల పాటు ఉంది. పిల్లలు, పెద్దలు అంతా ఇళ్ల నుంచి రోడ్లమీదికి వచ్చారు. కాని విద్యుత్ సరఫరా నిలిచి పోయినందున పట్టణం అంతా అంధకార మయమైంది.

బెరంగాబాదులో ఉదయం 4—20కు భూమి కంపించింది. పరిసర ఉదయం 6 గంటలకు భూమి కంపించినట్లు అనిపించింది.

వాస్కోడగామా వద్ద సైనిక భవనాలకు దెబ్బ

వాస్కోడగామా వద్ద భూమి [illegible] కంపించింది. దీనికి తోడుగా పెద్ద గాలులు కూడా వీచాయి.

వాస్కోడగామా వద్ద [illegible] సిబ్బంది భవనాలు కొంత దెబ్బతిన్నాయి.

ఉజ్జయిని. గుల్బర్గాలలో

ఉజ్జయినిలో ఉదయం 4.20కు సుమారు 15 సెకండ్ల పాటు భూమి కంపించింది.

ప్రమాదం వివరాలు వెంటనే తెలియలేదు.

గుల్బర్గాలో కూడా భూమి కంపించింది. [illegible] పట్టణంలో భూకంపం సంభవించడం యిదే ప్రథమం. ప్రజలు మెల్కొని, ఏమి జరిగిందో చూడడానికి బయటికి వచ్చారు.

[illegible] తెలియలేదు.

బెంగుళూరు, మంగళూరు

బెంగుళూరులో 4.20కు [illegible] కంపించింది. ఇది సుమారు 50 సెకండ్ల ఉంది. [illegible] సెకనుల తర్వాత రుళ్లు కంపించి, [illegible] సెకండ్లు ఉంది.

మంగుళూరులో 4.20కు భూమి కంపించడం ప్రారంభించి రెండు సెకనులు ఉంది. పట్టణ పరిసర ప్రాంతంలో కూడా భూమి కంపించింది.

[illegible] 10 మైళ్లలోని పెద్ద విమానాశ్రయంలో [illegible] సెకండ్లపాటు భూమి కంపించింది.

బళ్ళారి. బెల్గాం. హుబ్లీ

[illegible] అరనిముషం పాటు భూమి కంపించింది.

బెల్గాంలో భూకంపం రెండు సార్లు వచ్చింది. మొదట 4.20 ప్రాంతంలోను, రెండవది 6.20 ప్రాంతంలోను వచ్చాయి.

బెల్గాంలో ఉదయం 4.26కి భూకంపం వచ్చినట్లు నిముషం పాటు ఉంది.

హుబ్లీ పరిసరాలలోను, ధార్వార్ లోను, [illegible] కూడా భూమి కంపించింది.

కార్వార్‌లో

[illegible] భూకంపం 45 సెకండ్లు ఉంది. ఇది 4.25కు వచ్చింది. [illegible] పరిగ్గా గంట తర్వాత వచ్చి పదు సెకండ్లు ఉంది.

పెద్దగా శబ్దాలు గ్రామాలలో కూడా భూమి కంపించింది.

ఇలాంటి భూకంపం ఇక్కడ 1961లో వచ్చింది.

Printed and Published for Nagaswara Rao Estates Private Ltd. by S. Radhakrishna at the Andhra Patrika Press, Gandhi Nagar, Vijayawada-3. Editor : S Sambha Prasad, Phone : Vijayawada 5667, 5826.

10 వ తేదీ మధ్యాహ్నం 3.30 గం.లకు ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ గన్నవరం విమానాశ్రయంలో దిగినప్పుడు వారికి మర్యాదలు ఇవ్వబడింది. ఈ చిత్రంలో ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పి. పి. పి. అధ్యక్షులు శ్రీ కాసాని, కేంద్రమంత్రి కె. ఎల్. రావు, మరుపిల్ల చిట్టి, చేముల కూర్మయ్య ప్రభృతులున్నారు.



0 వ తేదీ సాయంత్రం గాంధీ సొసైటికి చెందిన శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రసంగిస్తున్నప్పుడు

పురపాలక సిబ్బంది 55వ ఏట నిర్బంధ పదవీ విరమణ

హైదరాబాద్, డిసెంబర్ 11 : పురపాలక ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 55గా నిర్ణయిస్తూ యీ ఉద్యోగుల పదవీ విరమణ సమస్యకు సంబంధించిన నిబంధనలకు సవరణల ముసాయిదాను గెజెటులో ప్రకటించారు.

ఈ ఉత్తర్వులు పురపాలక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు కూడా వర్తిస్తుంది

మినిస్టీరియల్, లేదా నాన్‌మినిస్టీరియల్ సర్వీసులలోను ఉద్యోగులు లేదా అధికార్లు 55వ ఏడు వచ్చిన వెంటనే నిర్బంధంగా పదవీ విరమణ పొయాలని యీ ఉత్తర్వులో పేర్కొన్నారు. ఈ విధంగా రిటైరయిన వారికి ప్రజాశ్రేయస్సు దృష్ట్యా పురపాలక కార్యవర్గం కాని, చైర్మన్ గాని చట్టం 74 వ శక్షన్ ప్రకారం ఒక దఫాలో ఒక ఏడాది మించకుండా నియమించుకున్నప్పటికి ఇందుకు ముందుగా ప్రభుత్వ అనుమతిని పొందవలసివుంటుంది.

అయితే యీ విధంగా రిటైరయిన వారిని ఏ ఉద్యోగమైనా వదిలో ఉంచరాదు.

హిందీ యేతరులు హిందీని జాతీయ భాషగా ఒప్పుకోరు

కేరళముఖ్యమంత్రి నంబూదిపాద్ ప్రకటన

మద్రాసు, డిసెంబర్ 11 :

ఏ హిందీయేతర రాష్ట్రమూ హిందీని 'రాష్ట్రభాష' (జాతీయ భాష)గా అంగీకరించబోదని, ఆత్మాభిమానం ఏమాత్రం వున్న వ్యక్తి అయినా విదేశభాష అయిన 'ఇంగ్లీషు'ను రాష్ట్రభాష జాతీయభాష కావడాన్ని అనుమతించజాలడని కేరళ ముఖ్యమంత్రి శ్రీ ఇ. ఎం. ఎస్ నంబూద్రిపాద్ నిన్న యిక్కడ ప్రకటించారు.

20వ మళయాళిమహాసభలో ప్రసంగిస్తూ, 'ప్రపంచంలో ఇంగ్లీషు అద్భుతమైన భాషఅని భావించే కొద్దిమంది భారతీయులు మినహా, మిగతా దేశప్రజలు ఇంగ్లీషు తొలగిపోయి, హిందీకాక తమ ప్రాంతీయభాష ల స్థానాన్ని ఆక్రమించాలని కోరుతున్నారని ఆయన పేర్కొన్నారు.

భారతదేశానికి ఏకైక జాతీయభాష అనేది లేదని, ఆ విషయంలో మహాత్మాగాంధీ ఘోరమైన పొరపాటు చేశారని ఆయన చెప్పారు. మనదేశంలో దాదాపు డజను జాతీయభాషలున్నవన్నారు.

తమ భాష, సంస్కృతి అత్యుత్తమమైనవని ప్రతివారు అనుకోవడం సహజమేనని, గౌరవనీయమైన ఈ ప్రాంతీయ తత్వాన్ని ఎన్ని ఉపదేశాలు చేసినా తొలగించడం సాధ్యం కాదని, అయితే ఈ ప్రాంతీయతత్వం ఎంతటి స్థాయికి చేరుతుందో, దేశంలోని వివిధ ప్రాంతాలలో హిందీ, హిందీయేతర ప్రజల 'ఉద్యమప్రవర్తన' బుజువు చేస్తున్నదని ఆయన అన్నారు.

అన్ని భాషలకు పూర్తి సమానత్వాన్ని ప్రమోదించడం ఒక్కటే రక్షణ మార్గమని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు. ఆ తర్వాత ఆచరణ సౌకర్యాన్నిబట్టి అంతర్రాష్ట్రీయ వర్తమానాలకు తగిన భాషను నిర్ణయించుకోవచ్చునని, ఈ నిర్ణయాన్ని 'ఏవిధ చారిత్రికాభివృద్ధి ప్రకృతి శక్తులకు, సదలవచ్చునని ఆయన అన్నారు.

తాము ఇంగ్లీషును ద్వేషించడంలేదని, అయితే 'మనకు సహాయపడగల విద్యాభాషగా మాత్రమే దానిని అధ్యయనం చేయవలసి వస్తుందని ఆయన చెప్పారు.

'ప్రాంతీయ పత్రిక రచన పై మహాసభలో చదవబడిన పత్రంపై వ్యాఖ్యానిస్తూ, దేశంలోని యితర ప్రాంతాలపై అధికారం చెలాయించడానికి ప్రయత్నిస్తున్న హిందీ ప్రాంతాల తలసరి ఆదాయం, హిందీయేతర ప్రాంతాల తలసరి ఆదాయంకన్న తక్కువనిలయన పేర్కొన్నారు. సాంఘిక, సాంస్కృతిక విషయాల్లో కూడా హిందీ ప్రాంతాలు వెనుకబడివున్నవని ఆయన చెప్పారు.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్ మొదలైన రాష్ట్రాలకన్నా ఎక్కువ తలసరి ఆదాయం వున్న కేరళ తీవ్ర నిరుద్యోగ సమస్యను ఎదుర్కొంటున్నదని చిబుతూ, ప్రాంతీయ ప్రణాళికా రచన లేకపోతే ప్రాంతీయ తత్వం పెరుగుతుందని ఆయన చెప్పారు.

భాషాత్వంకూడా అభివృద్ధిలో అసమానత్వంతో ముడిపడివున్నదని ఆయన అభిప్రాయపడ్డారు.

అతివాద కమ్యూనిస్టు పార్టీయేతర సభ్యుడు శ్రీ ఇ. కె. నయనార్ మాట్లాడుతూ, గత పంచవర్ష ప్రణాళికల్లో చేపట్టిన కేంద్రరంగ ప్రాజెక్టుల పెట్టుబడులకు చాలని ఆర్థిక కేటాయింపులు జరపడంద్వారా కేంద్రం తీవ్ర అన్యాయంచేసిందని పేర్కొన్నారు.

పరిశ్రమలకు సబ్సిడీ

బెర్హంపూర్, డిసెంబరు 10 : తమ తల్లి తీవ్రంగాఅనారోగ్యంగాఉండటం చేత ఒరిస్సాలో ఉపరాష్ట్రపతి మరోరెండు రోజులు అదనంగా ఉంటారు. నిర్ణీత కార్యక్రమం ప్రకారం డిసెంబరు 13వ తేదీన, 15వ తేదీన ఆయన ఒరిస్సా నుండి బయలుదేరి వెడతారు.

హెడన్‌సా
HADENSA
మూల వ్యాధులకు.
ప్రతి చోట దొరుకును

స్టెయిన్ లెస్ స్టీలు
ఉపయోగించకుండా ఖరారు స్టెయిన్ లెస్‌మాదిరి నామానులు నాణ్యంగా చౌకగా తయారుచేయు నూతన సాంకేతిక విధానమైన పరిశ్రమలో ఆసక్తి ఉన్నవారు, అతి రూపాయలకు తక్కువ లేకుండా పెట్టుబడి పెట్టగలిగిన వారు యీ క్రింది అడ్రసుకు వెంటనే వ్రాయవలెను.
బాక్సు నెం. 2083
C/O ఆంధ్రపత్రిక,
విజయవాడ—3.

ఆదా చేయుటకై ఖర్చు చేయండి
జీవితంలో ఒకే ఒక మారు ఖర్చు చేయండి. మీ డబ్బును అట్లాస్ సైకిల్ పై వెచ్చించండి.
అది మొదలు అది మీ జీవితమంతా ప్రయాణ ఖర్చులను, కాలమును ఆదా చేయుటకు సహాయపడును. మీకు అనేక యిబ్బందులనుకూడా అది తొలగించును.
అట్లాస్
నేటి అందమైన సైకిల్
ది అట్లాస్ సైకిల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
సాహిబాబాద్ (ఢిల్లీ సమీపం)

మీ నిర్వహణ ఖర్చులు తగ్గించుకోండి
టివియస్ వారు అమ్మే ఆటో విడిభాగాలను కొనండి
వీమోటారు లేక బస్‌ల స్వంతదారుని అడగండి. టివియస్ వారు అమ్మే వస్తువులు భాగాలు బాగా పనిచేస్తాయని బాలాకాలం మన్నుతాయని చెబతాడు అతడు.
కారణము : టివియస్ ద్వారా అమ్మకమయ్యే వస్తువుల తయారీదారులు వారి వారి వ్యక్తిగత రంగాలలో నిపుణులైన నాయకులు
చాలా కాలం పరీక్షచేసి విశిష్టమైన ఆటో విడిభాగాలనే టివియస్‌వారు లభింపజేస్తారు.
Commercial Wheels
Standard Battery
Camera Springs and Leaves
FERODO Brake Linings and Clutch Facings
Automobile Electrical Equipment
MICO Fuel Injection Parts
BANCO-ROYAL Gaskets and Radiators
BORG & BECK Clutch Spares
Hydraulic Brake System
KAP AUTO PARTS
Compressors and Servos
allite Bulbs
DOUBLE Service Parts
SIRUBBER Engine Mountings and Bushing Kits
ROLON Timing Chains
FRITZ Filter Elements
Clutch Housings, Brake Drums and King Pins
Tie Rod Ends
Fenner Fan Belts
NBC Ball Bearings
ABC Roller Bearings
Hydraulic Brake Parts
HELLA Horns
Lubrication Fittings
TEX Wiper arms and Blades
Commercial Wheels
TVS
టి. వి. సుందరం అయ్యంగార్ & సన్స్ ప్రైవేట్ లిమిటెడ్
మధురై - తిరుచ్చి - తిరునల్వేలి - పుదుక్కోట్టై - శేలమ్ - కోయంబత్తూరు - త్రివేండ్రమ్.
సుందరమ్ మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు - బెంగళూరు - విజయవాడ (ఆ.ప్ర.)
మద్రాసు ఆటో సర్వీసు ప్రైవేట్ లిమిటెడ్ మద్రాసు - బెంగళూరు.